**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 14-10-2025 | సంపుటి : 11 | సంచిక : 242 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి

**భవిష్యత్ తరాలకు ఆదర్శంగా రాజధాని**
**రాజధాని రైతుల త్యాగాన్ని మరువలేం**
**వారు పడ్డ కాష్టాలన్నీ గర్తున్నాయి**
**వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత మాదే**
**సిఆర్‌డిఎ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు**



అమరావతి,అక్టోబర్13: దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యద్భుత నరగంగా అమరావతి రాజధాని నిర్మాణం కాబోతున్నదని సిఎం చంద్రబాబు అన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉంటుందో కానీ, మన రాజధాని అమరావతి అంతకుమించి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది కేవలం రాజధాని మాత్రమే కాదని, మనభవిష్యత్ ఆశలకు తార్కాణంగా ఉంటుందన్నారు. అలాగే రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. భూములు ఇచ్చిన రైతుల అవస్థలు చూశానని.. రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థితిలో విభజన జరిగింది. రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం. అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తయారు చేశాం. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది ఒక్క అమరావతిలోనే. గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5 వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఇక్కడి రైతులు కూడా బాగుపడతారని హామీ ఇస్తున్నానని అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారని.. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారని అన్నారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టిందని విమర్శించారు.రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నామని... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూమి కావాలని.. ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారని అన్నారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించామని.. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు తనకు దారి చూపారని సీఎం వెల్లడించారు. రైతులు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని.. రాజధాని వేశ్యల ప్రాంతమని మాట్లాడారని.. ఎడారి, స్మశానం అన్నారని మండిపడ్డారు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదన్నారు. 30, 40 లక్షల ఎకరాలు సాగు చేసే నది కృష్ణా నది ఇక్కడ పారుతోందని, ప్రపంచంలో ఎక్కడా లేని సిటీ అమరావతి అని తెలిపారు. ఇక్కడ గ్రీనరీ అద్భుతంగా వస్తుందని.. ఇక్కడ బ్లూ , గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పుకు మీరు, నేను, రాష్ట్ర ప్రజలు ఎంత అనుభవించారో చూశారు. ఇకపై ఎన్‌డీఏ ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. అమరావతి కన్నా విశాఖ ముందుకు వెళుతోంది. అమరావతికి శంకుస్థాపన సమయంలో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి నీరు తెచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని ప్రధాని తెచ్చారు. అందుకే అమరావతి నిలిచింది. రైతులను నేను మరిచిపోను.. మరిచిపోతే త్యాగాన్ని మరిచిపోయినట్టే' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంతో ఆదాయం సృష్టిస్తుందన్నారు. హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు 70శాతం ఆదాయాన్ని సమకూరుస్తోందని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశాఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



# గాజా నుంచి ఇజ్రాయెల్ బందీల విడుదలను స్వాగతించిన మోదీ..

**ట్రంప్ శాంతి ప్రయత్నాలపై ప్రశంస**




న్యూఢిల్లీ: ఇజ్రాయెల్-గాజా శాంతి ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన నిరంతర శాంతి ప్రయత్నాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. గాజా నుంచి 20 మంది ఇజ్రాయెల్ బందీలు తిరిగి విడుదల కావడాన్ని స్వాగతించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ తన స్పందన తెలియజేశారు.'రెండేళ్లకు పైగా చెరలో ఉన్న బందీలందరూ విడుదల కావడాన్ని మేము స్వాగతిస్తున్నాం. వారి కుటుంబ సభ్యుల ధైర్య సాహసాలకు, అధ్యక్షుడు ట్రంప్ నిరంతర శాంతి యత్నాలకు, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు దృఢ సంకల్పానికి దక్కిన గౌరవం ఇది. ఈ ప్రాంతంలో శాంతి నెలకొనేందుకు చిత్తశుద్ధితో కృషి చేసిన అధ్యక్షుడు ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తున్నాం' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గత శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రధాని తాజా సందేశం ఇచ్చారు. కాల్పుల విరమణలో భాగంగా రెండేళ్లుగా పైగా బందీలుగా ఉన్న 20 మందిని హమాస్ సోమవారం ఉదయం విడిచిపెట్టింది. తొలుత ఏడుగురు బందీలను, ఆ తర్వాత మరో 13 మందిని అప్పగించింది. ఒప్పందంలో భాగంగా 48 మంది ఇజ్రాయెస్ వాసులను హమాస్ విడిచిపెట్టాల్సి ఉన్నప్పటికీ బందీల్లో 20 మంది మాత్రమే సజీవంగా ఉన్నారు. వారందరినీ విడుదల చేసిన హమాస్ త్వరలోనే తక్కిన 28 మంది మృతదేహాలను కూడా అప్పగించనుంది.

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ..

**పలు కీలక అంశాలపై చర్చ**

అమరావతి, అక్టోబరు 13 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ తో దేశ రాజధాని ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీ దాదాపు 40 నిమిషాల పాటు జరిగింది.కర్నూలులో తలపెట్టిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించారు సీఎం చంద్రబాబు. అలాగే, నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరుగనున్న సీఐఐ పార్టనర్‌షివ్ సమ్మిట్‌కు మోదీని ఆహ్వానించారు. మరోవైపు ఢిల్లీలో రేపు



(మంగళవారం) గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకునే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు.కాగా, చారిత్రాత్మక గూగుల్ ఏఐ హబ్‌కు రేపు(మంగళవారం) ఢిల్లీలో అవగాహన ఒప్పందం జరుగనుంది. చంద్రబాబు బ్రాండింగ్, లోకేష్ కృషితో అతిపెద్ద పెట్టుబడి ఏపీకి రానుంది. గూగుల్ రాకతో ఏఐ సిటీగా రూపాంతరం చెందనుంది విశాఖపట్నం. మంత్రి లోకేష్ అమెరికా పర్యటనలోనే సంస్థ ప్రతినిధులతో తొలి చర్చలు జరిగిన విషయం తెలిసిందే. ఈ డీల్ తో ఏపీకి భారీ ఆదాయంతోపాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగ అవకాశాలని కూటమి ప్రభుత్వం కల్పించనుంది.

# రాహుల్ ఓటు చోరీ వ్యాఖ్యలపై పిల్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. ఆయన ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిన్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌కు సూచించింది.'పిటిషనర్ తరఫు న్యాయవాది వాదన విన్నాం. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం కింద దాఖలైన ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు నిరాకరిస్తున్నాం. కావాలనుకుంటే ఈసీఐను పిటిషనర్ ఆశ్రయించవచ్చు' అని ధర్మాసనం పేర్కొంది. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు.



# లిక్కర్ మాఫియా డాన్ జగన్

**మాఫియాను అరికట్టే యత్నంలో ప్రభుత్వం**
**మంత్రి నిమ్మల రామానాయుడు**



కర్నూలు,అక్టోబర్13: ఏపీలో లిక్కర్ మాఫియాను పెంచి పోషించింది జగనే అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాఫియాను అరికట్టే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు సీఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కర్నూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సక్సెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేశామన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోదీ పర్యటన కోసం రాయలసీమ ప్రజలు ఎదురు చూస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జీఎస్టీలో మార్పులు చేయడం వల్ల పేద మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 20 నుంచి 40 వేలు ఆదా అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం మీద దాదాపుగా 8 వేల కోట్ల రూపాయల వరకు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. దేశ చరిత్రలో ఎప్పుడు ధరలు పెరగడం చూశాం. జీఎస్టీ సంస్కరణ వల్ల ధరలు తగ్గడం కూటమి ప్రభుత్వంలోనే చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీలో మార్పుల వల్ల మందులు, దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాల ధరలు భారీగా తగ్గాయని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమకు హంద్రీనీవా ప్రాజెక్టు గుండెకాయ అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రాజెక్టును గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అతి తక్కువ సమయంలో హంద్రీనీవా ప్రాజెక్ట్ కాలువను విస్తరణ పనులు చేపట్టి, చివరి ఆయకట్టుకు నీరు అందించిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మంత్రి నిమ్మల కొనియాడారు. వైసీపీ అబద్దాలను నమ్ముకొని మనుగడ సాగిస్తోందని ఆరోపించారు. నాసిరకం మద్యానికి ఆద్యుడు మాజీ సీఎం జగనే అని విమర్శించారు. మొలకలచెరువులో నకిలీ మద్యం స్కామ్ బయట పెట్టిందే కూటమి ప్రభుత్వమని గుర్తు చేశారు.

# ఏపీ పోలీస్ శాఖ ఇలాగేనా.. హైకోర్టు ప్రశ్నల వర్షం

అమరావతి, అక్టోబరు 13: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ (ను మూసివేయడం మేలని ఏపీ హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో డీజీపీ, పోలీసు శాఖ నిద్రపోతోందని.. పోలీసు వ్యవస్థ పనిచేసేది ఇలాగేనా అని ప్రశ్నించింది. తిరుపతి పరకామణి కేసు విచారణ సందర్భంగా పోలీసు శాఖ పనితీరుపై నిప్పులు చెరిగింది హైకోర్టు. రికార్డులు సీజ్ చేయమని సెప్టెంబర్ 19వ తేదీన ఉత్తర్వులు ఇచ్చినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించింది.సీఐడీలో ఐజీ పోస్టు లేదనే కారణంతో ఆదేశాలు అమలు చేయరా..? అని నిలదీసింది. నిబద్ధత ఉంటే ఐజీ స్థాయి అధికారిని నియమించి రికార్డులు సీజ్ చేయమని డీజీపీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చేవారని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తులో కీలకమైన రికార్డులను సీజ్ చేయడంలో డీజీపీ విఫలం అయ్యారని ఫైర్ అయింది ఏపీ హై కోర్టు.ఆ ఆధారాలను తారుమారు చేసేందుకు వీలుగా తప్పు చేసిన వారికి పోలీసులు సహకరించారని ఆరోపించింది. పోలీసు శాఖ చర్యలే ఈ కేసులో ఎంత నిజాయితీగా వ్యవహరించాయో చెబుతున్నాయని ఎద్దేవా చేసింది. రికార్డులు సీజ్ చేసి హైకోర్టు ముందు ఉంచాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ అక్టోబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. పరకామణిలో అక్రమాలపై ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఏపీ హైకోర్టు.



# సంపాదకీయం

మంగళవారం 14-10-2025

## చేపలను మింగుతున్న కాలుష్యం !

పరిశ్రమల కాలుష్యం నదులను, చెరువులను, చివరకు సముద్రాన్ని కూడా కలుషితం చేస్తోంది. మన జీవితాలు ఏమయితేనేమి అన్న ధోరణిలో పరిశ్రమల యజమానులు కాలుష్యాన్ని విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఒకప్పుడు పటాన్ చెరువు కాలుష్యంపే ఏళ్లుగా పోరాటాలు జరిగాయి. తరవాత ఎల్‌బినగర్ సిరిస్ కంపెనీ కాలుష్యంపైనా పోరాటాలు సాగాయి. హుస్సేన్ సాగర్ కాలుష్యం అలాగే ఉండిపోయింది. కొబ్బరినీళ్లలా హుస్సేన్ సాగర్ నీళ్లను చేస్తానన్న కెసిఆర్ కూడా పట్టించుకోలేదు. ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరించినా అడుగులు పడడం లేదు. ఇప్పుడు ఉప్పాడ కాలుష్యం పై మత్స్యకారులు పోరాటం చేస్తున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గట్టిగానే స్పందించారు. అయితే ఆయన పట్టుదల ఎంతవరకు అన్నది తేలాల్సి ఉంది. పట్టుదలతో కాలుష్యాన్ని అరికట్టగలిగితే చిరస్థాయిగా నిలిచిపోతారు. సముద్రాన్ని కాపాడుకున్నవారం అవుతాం. అలాగే విశాఖలో సముద్రజలాల కాలుష్యం కూడా ఇంతకుమించి ఉంది. వీటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై కాలుష్య నియతం÷-రణ అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కళ్యాణ్ తెలుసు కున్నారు. దీనిపై ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టి ఉంది. నిజానికి ఉప్పాడ తీరంలో ఉంటున్న వారంతా సముద్రాన్నే నమ్ముకుని చేపల వేట ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులు. ఏళ్ల తరబడి వేటే ఆధారంగా జీవిస్తున్నారు. వీరి ఉపాధికి ఫార్మా కంపెనీలు గండి కొడుతున్నాయి. ఈ పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంతో చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాకినాడ జిల్లా కెఎస్ఇజడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమల్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్‌ను రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఫార్మా వ్యర్థాలు, విషపూరిత జలాలను శు ద్ధి చేయకుండా సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నారు. అరబిందో పరిశ్రమ నుంచి కూడా భారీ పైపులైను ద్వారా వ్యర్థాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. నిర్వహణ ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫార్మా కంపెనీలు, తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హేచరీల ద్వారా రసాయనిక జలాలు, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి వదిలేస్తున్నారు. దీనివల్ల చేపలు దూరంగా వెళ్లిపోయాయి. కొన్ని చేపలు చనిపోతున్నాయి. పరిశ్రమల కాలుష్యంపై వైసిపి హయాం నుంచీ పోరాటం చేస్తున్నారు.. ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం మారిన తర్వాతైనా న్యాయం జరుగుతుందని ఆశించారు. వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతే వ్యర్థాలను సముద్రంలోకి వదలాలని కోరుతున్నారు. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి తొండంగి మండలం అద్దారిపేట వరకు సుమారు 32 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. ఈ రెండు మండలాల్లో 18 గ్రామాలకు చెందిన దాదాపు 50 వేల మంది మత్స్యకారులు చేపల వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల వల్ల చేపలు చనిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్ల నుంచి చేపల ఉత్పత్తి తగ్గిపోయిం దని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్నబోటుపై వేటకు వెళ్తే రోజుకు రూ.5 వేల నుంచి రూ.8 వేల విలువైన మత్స్య సంపద దొరికేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. ఒక్కసారి వేటకు వెళ్తే చిన్నబోటుకు రూ.2 వేలు, పెద్ద బోటుకు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకూ ఆయిల్‌కు ఖర్చవుతుందని తెలిపారు. పెద్ద బోట్లలో 12 మంది వరకూ వేటకు వెళ్తారని, 15 రోజుల వరకూ సముద్రం లోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఆయిల్, ఐస్, ఇతర నిర్వహణకు మొత్తంగా రూ.1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. ఖర్చులుపోనూ గతంలో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఆదాయం సమకూరేదని, ప్రస్తుతం చేపలు దొరక్కపోవడంతో ఖర్చులు కూడా రావట్లేదని ఉప్పాడ మత్స్యకారులు తెలిపారు.గత జగన్ ప్రభుత్వ హయాం నుంచి ఈ సమస్యల పరిష్కారం కోసం మత్స్యకారులు ఆందోళనలు సాగిస్తున్నారు. మత్స్యకారులు గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీచ్ రోడ్డుని పూర్తిగా నిర్బంధించి పది రోజులపాటు నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల కోడ్‌తో ఆందోళన విరమించారు. ఎన్నికల సమయంలో ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడారు. కాలుష్య పరిశ్రమలను నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఆయన డిప్యూటీ సిఎం అయినప్పటికీ హామీ అమలు కాలేదు. దీంతో, మత్స్యకారులు మళ్లీ ఆందోళనబాట పట్టారు. వేల సంఖ్యలో ఉ ప్పాడ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించి ఇటీవలే వారితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# 40 ఏళ్లుగా రిపేర్ లేని రోడ్డు



పూణె, అక్టోబరు 13, మన భారతదేశంలో కొన్ని ప్రయాణాలు చేసేటప్పుడు గతుకుల రోడ్లు.. డ్యామేజ్ అయినా రహదారులు కనిపిస్తూ ఉంటాయి. అయితే కొత్తగా వేసిన రోడ్డు సైతం కొన్ని రోజుల తర్వాత వెంటనే గుంతలు పడడం లేదా డ్యామేజ్ అవ్వడం జరుగుతుంది. కానీ పూణేలోని ఓ రోడ్డు 48 సంవత్సరాల కిందట వేయగా.. ఇప్పటివరకు ఆ రోడ్డు చెక్కుచెదరకుండా ఉంది. అంతేకాకుండా 2.5 కిలోమీటర్ల వరకు ఒక్క గుంత కూడా కనిపించదు. అసలు విషయం ఏంటంటే ఈ రోడ్డు నిర్మించే ముందే కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి ఒక సవాలు విసిరారు. 10 సంవత్సరాల వరకు ఈ రోడ్డుపై ఒక్క గుంత ఉన్న కూడా తిరిగి రోడ్డు మొత్తం వేస్తామని అన్నారు.. కానీ 48 సంవత్సరాల వరకు ఆ రోడ్డు నాణ్యతతో ఉంది. ఇంతకీ ఆ రోడ్డు పూణేలో ఎక్కడ ఉంది? దీనిని నిర్మించింది ఎవరు? ఆ తర్వాత వీరికి జరిగిన నష్టం ఏంటిపూణే లోని జంగ్లీ మహారాజ్ రోడ్.. దీనినే ప్రస్తుతం ఏఓ రోడ్డు అని పిలుస్తున్నారు. శివాజీ నగర్ నుంచి దక్కన్ జింఖానా వరకు 2.5 కిలోమీటర్ల వరకు 6 రోడ్డు కనిపిస్తుంది. దీనిని 1976 జనవరిలో ప్రారంభించారు. 1972లో మహారాష్ట్రలో కరువు, మరదల కారణంగా పూణేలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసం అయ్యాయి. ఆ సమయంలో కొందరు రాజకీయ నాయకులు మాట్లాడుతూ ముంబైలోని రోడ్లు ఎన్నో వరదలు వచ్చినా కూడా తట్టుకొని ఎందుకు ఉంటున్నాయి? అన్న ప్రశ్నలు లేవనెత్తారు. దీంతో ముంబైకి చెందిన రెకాండో అనే సంస్థ హార్ట్ మిక్స్ హాట్ ఎతిలీ అనే టెక్నాలజీతో రోడ్లను నిర్మిస్తుందని కొందరు చెప్పారు. ఈ రికనీడో సంస్థను పార్శి సోదరులు నడిపేవారు. ఈ విషయం తెలుసుకున్న పూణేలోని కార్పొరేటర్ శ్రీకాంత్ శిలోరే పట్టుదలతో పార్శ బ్రదర్స్ కు శివాజీ నగర్ రోడ్డు కాంటాక్ట్ గా అప్పగించారు.అయితే వారు కాంటాక్ట్ లో పేర్కొన్న ప్రకారం.. 10 సంవత్సరాల వరకు రోడ్డు నాణ్యత దెబ్బతింటే తిరిగి పూర్తిగా నిర్మిస్తామని సవాల్ విసిరారు. వీరు ఈ రోడ్డు నిర్మించే సమయంలో నాణ్యతను ఉపయోగించి హాట్ ఎతిలీ టెక్నాలజీని ఉ పయోగించారు. భవిష్యత్తులో కేబుల్స్, తుఫాను వంటి నీటి కాలువల కోసం రోడ్డు అంచున ప్రత్యేకంగా డక్టులను ఏర్పాటు చేశారు.ఈ విధంగా వారు వేసిన రోడ్డు 48 సంవత్సరాల వరకు నాణ్యతతో కూడుకొని ఉంది. ఇప్పటివరకు ఈ రోడ్డుపై ఎక్కడ గుంత ఏర్పడలేదు. 2010లో స్వల్ప మరమ్మతులు మినహా రోడ్డుకు నిర్వహణ ఖర్చులు ఎక్కడ అవసరం పడలేదు. అయితే దురదృష్టం ఏంటంటే ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత రికండో కంపెనీకి మళ్లీ కొత్త ప్రాజెక్టు రాలేదు. పార్శ బ్రదర్స్ వయసు ఎక్కువగా కారణంగా వారు మరో ప్రాజెక్టు చేపట్టలేదు అన్న ప్రచారం ఉ ంది. ఇటీవల వేసిన చాలా రోడ్లు, బ్రిడ్జిలు ఏడాది తిరగకముందే నాణ్యతను దెబ్బతింటున్నాయి. అలాంటి వారికి ఈ ఏఓ రోడ్డు స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు.

# బీహార్ ఎన్డీయే లెక్క తేలింది

పాట్నా, అక్టోబరు 13, బీహార్‌లో సీట్ల పొత్తు చర్చలు కొలిక్కి వస్తున్నాయి. ఎన్డీఏ కూటమిలో సీట్ల సర్దుబాటుపై ఢిల్లీలో బీజేపీ నేతల కీలక సమావేశం జరిగింది. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో జరిగిన భేటీ అమిత్‌షాతో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. అక్టోబర్ 13వ తేదీన బీజేపీ అభ్యర్థుల జాబితా విడదలయ్యే అవకాశం ఉంది. ఎల్‌జేపీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్‌తో బీజేపీ నేతల మంతనాలు జరిపారు. సీట్ల సర్దుబాటు కోలిక్కి రావడంతో సంతోషంగా ట్వీట్ చేశారు.త్వరలో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు, ఎన్డీఏ సభ్యులందరూ పరస్పర అంగీకారంతో సీట్ల పంపిణీని సుహృద్భావ వాతావరణంలో పూర్తి చేశారని, బీజేపీ బీహార్ ఇన్‌చార్జ్ వినోద్ తవ్డే అన్నారు. ఈ నిర్ణయాన్ని అన్ని ఎన్డీఏ పార్టీల నాయకులు, కార్యకర్తలులు ఆనందంగా స్వాగతించారని వినోద్ తవ్డే అన్నారు. బీహార్‌లో మరో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అన్ని మిత్రదేశాలు సిద్ధంగా ఉన్నాయని, దృఢ సంకల్పంతో ఉ న్నాయని ఆయన తెలిపారు. అన్ని ఎన్డీఏ పార్టీల నాయకులు, కార్యకర్తలు దీనిని ఆనందంగా స్వాగతించారని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోషల్ మీడియా వేదికగా ప్రకటిచారు.

బీజేపీ ? 101 సీట్లు
జేడీయూ ? 101 సీట్లు
ఎల్‌జేపీ (రామ్ విలాస్) ? 29 సీట్లు
ఆర్‌ఎల్‌ఎమ్వో ? 06 సీట్లు
హామ్ ? 06 సీట్లు

ఎన్డీఏ లో సీట్ల పంపకాల ఏర్పాటు గురించి కేంద్ర మంత్రి, హామ్ వ్యవస్థాపకుడు జితన్ రామ్ మాంఝీ మాట్లాడుతూ, "ఎటువంటి ఆగ్రహం లేదా ఫిర్యాదు లేదు. మేమందరం సంతృప్తి చెందాము. మాకు ఆరు సీట్లు వచ్చాయి. కాబట్టి ఇది హైకమాండ్ నిర్ణయం. మేము దానిని అంగీకరిస్తున్నాము" అని అన్నారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. మొదటి దశ పోలింగ్ నవంబర్ 6న జరుగుతుంది. 121 స్థానాలకు. రెండవ దశ పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. 122 స్థానాలకు. ఫలితాలు నవంబర్ 14న ప్రకటిస్తారు. ఈ ఎన్నికల్లో 74.2 మిలియన్ల ఓటర్లు ఉన్నారు. వీరిలో 39.2 మిలియన్లు పురుషులు, 34.9 మిలియన్లు మహిళలు. రెండు దశల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీఏ కూటమిలో ఐదు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. బీహార్‌లో థర్డ్‌ఫ్రంట్ నుంచి మజ్లిస్ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపుతోంది. 16 జిల్లాల్లో 32 మంది అభ్యర్థుల తొలి జాబితాను మజ్లిస్ పార్టీ విడుదల చేసింది. 100 సీట్లలో పోటీ చేస్తామని ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు.మరోవైపు అక్టోబర్ 15వ తేదీ నుంచి బీహార్ ఎన్నికల ప్రచార రంగంలోకి దిగనున్నారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. ఈ నెల 15న బీజేపీ కార్యకర్తలతో మోదీ మాట్లాడుతారు. మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ ప్రచారంలో పాల్గొనాలని.. తమ సూచనలు నమో యాప్‌లో పంచుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తల సూచనలపై ప్రధాని మోదీ సమావేశంలో చర్చిస్తారు.

# బనకచర్ల డీపీఆర్ కోసం టెండర్లు


మహబూబ్ నగర ,అక్టోబరు 13 పోలవరం?బనకచర్ల లింక్ ?ప్రాజెక్టు విషయంలో ఏపీ, కేంద్రం ఒక్కటయ్యాయి. ప్రాజెక్టుపై తెలంగాణతో పాటు కర్నాటక, తాజాగా మహారాష్ట్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని ఏపీ సీఎం చంద్రబాబు.. తన మిత్ర పక్షమైన బీజేపీ అండతో బనకచర్లపై వేగం పెంచారు. ఈ క్రమంలో డిటెయిల్డ్? ప్రాజెక్ట్? రిపోర్టు (డీపీఆర్) తయారీ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్లను పిలిచింది. అదే రోజు నుంచి సంస్థలకు టెండర్? డాక్యుమెంట్ అందుబాటులో ఉంచింది. ఈ నెల 22న ఉదయం 11 గంటల వరకు టెండర్?డాక్యుమెంట్లను సమర్పించేలా గడువు విధించింది. టెండర్?డిపాజిట్?రూ.7.75 లక్షలుగా పేర్కొన్న ఏపీ.. పని విలువను రూ.9.2 కోట్లుగా వెల్లడించింది. ఈ విషయమై 20 రోజుల క్రితమే తెలంగాణ సర్కార్‌కు కేంద్ర జలశక్తి శాఖ లేఖ రాసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రాజెక్టుకు టెక్నో ఎకనామికల్?అప్రైజల్స్?ఇవ్వబోతున్నామని ఆ లేఖలో పేర్కొన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను కొద్ది నెలల క్రితం కేంద్రానికి ఏపీ సమర్పించింది. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దంటూ కేంద్ర మంత్రికి సీఎం రేవంత్? రెడ్డి లేఖ రాయగా, ఈ మేరకు కేంద్రం రిప్లై ఇచ్చినట్టు తెలిసింది. ఏపీ చేపట్టిన పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రాజెక్టును వరద జలాల ఆధారంగా కడుతున్నట్టు ఏపీ చెబుతున్నదని.. అయితే, ఆ వరద జలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోగా మిగిలిన జలాలనే మళ్లిస్తారా లేదా అన్నది క్లారిటీ లేదని పేర్కొంది. ఎగువ రాష్ట్రాలు ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులకు దీని వల్ల నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేసింది. గోదావరి జలాలను కృష్ణా బేసిన్?మీదుగా పెన్నా బేసిన్‌కు తరలిస్తున్నారు కాబట్టి.. బచావత్?ట్రిబ్యునల్?అవార్డు ప్రకారం ఆ తరలించే జలాల్లో తమకూ వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్?పీఎఫ్ఆర్‌పై తాజాగా సెంట్రల్?వాటర్?కమిషన్?(సీడబ్ల్యూసీ)కు మహారాష్ట్ర తన అభ్యంతరాలను తెలియజేసింది. పీఎఫ్ఆర్‌లో పేర్కొన్న అంశాలపై ఎగువ రాష్ట్రాలు క్రాస్?ఎగ్జామినేషన్?చేసే అవకాశం ఇవ్వాలని కోరింది. 1978 బచావత్ ట్రిబ్యునల్ అవార్డు కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తున్న 80 టీఎంసీల జలాల్లో కృష్ణా బేసిన్‌లోని రాష్ట్రాలైన నాటి ఉమ్మడి ఏపీకి 45 టీఎంసీలు, కర్నాటకకు 21, మహారాష్ట్రకు 14 టీఎంసీల చొప్పున వాటాను కేటాయించిందని గుర్తు చేసింది.ప్రస్తుతం ఏపీ పోలవరం ద్వారా ఇప్పటికే 80 టీఎంసీలను మళ్లిస్తున్నదని, పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు మరో 243 టీఎంసీలను మొత్తంగా 323 టీఎంసీలను కృష్ణాకు మళ్లించనుందని పేర్కొంది. కాబట్టి బచావత్? ట్రిబ్యునల్ అవార్డు గతంలో నిర్దేశించిన నిష్పత్తి ప్రకారం ఆ మళ్లించే జలాల్లోనూ తమకు వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. కేంద్రం పీబీ లింక్ ప్రాజెక్టుకు అనుమతిస్తే అవార్డు ప్రకారం తమ వాటా వినియోగించుకుంటామని ఆ లేఖలో స్పష్టం చేసింది. ఇందులో పొరుగు రాష్ట్రాలతో సంప్రదించాల్సిన పనికూడా లేదని స్పష్టం చేసింది. వరద జలాల ఆధారంగా ప్రాజెక్టులను నిర్మించినట్టయితే.. వాటి డీపీఆర్‌ల తయారీకి మార్గదర్శకాలు ఉంటే పంపించాలని, తాము కూడా వరద ఆధారిత ప్రాజెక్టుల డీపీఆర్‌లను పంపుతామని మహారాష్ట్ర తెలిపింది. తమ రాష్ట్రంలోనూ విదర్భ తదితర కరువు పీడిత ప్రాంతాలున్నాయని ఆ లేఖలో గుర్తుచేసింది.బనకచర్ల విషయంలో ఏపీ దూకుడుపై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. బనకచర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దని స్వయంగా సీఎం రేవంత్?రెడ్డి, ఇరిగేషన్?శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు.. రెండు రాష్ట్రాల సీఎంలతో కేంద్రం ఏర్పాటు చేసిన మీటింగులోనూ పాల్గొన్నారు. ఆనాడు లోపల బనకచర్ల గురించి చర్చ జరగలేదని చెప్పినా.. ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు బయట మీడియాతో బనకచర్లను కట్టితీరుతామని చెప్పారు.దీంతో ఈ వ్యవహారంపై ఈఎన్సీ జనరల్?తాజాగా పోలవరం ప్రాజెక్ట్? అథారిటీ (పీపీఏ)తో పాటు సెంట్రల్?వాటర్? కమిషన్?(సీడబ్ల్యూసీ)కు ఫిర్యాదు చేశారు. టెండర్ల ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లో ఆపాలని డిమాండ్?చేశారు. ఏపీ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టు చేపడ్తోందని, వరద జలాల కాన్సెప్టే లేనప్పుడు దాని ఆధారంగా ఎలా ప్రాజెక్టును చేపడతారని ప్రశ్నించారు.

# మార్పులతో బీహార్ ఎలక్షన్స్

పాట్నా, అక్టోబరు 13, )బీహార్ అసెంబ్లీకి నవంబర్‌లో ఎన్నికలు జరగనున్నాయి. రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ అమలు చేయని మూడు కీలక చర్యలను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. అధికార, విపక్ష పార్టీలకు అభ్యంతరం చెప్పే వీలు లేకుండా, ఈ మార్పులు ఓట్ల క్రమబద్ధమైన లెక్కింపు, ఫేక్ ఓటింగ్ నిరోధానికి దోహదం చేయనున్నాయి.ఈసీ చేపట్టిన మూడు మూడు మార్పుల్లో మొదటిది ఇది. ప్రతీ పోలింగ్ బూత్‌లో ఓటింగ్ ప్రారంభం నుంచి అంటే ఈవీఎంల స్టిక్కర్లు తొలగించి పోలింగ్ తర్వాత మళ్లీ ఈవీఎంలకు సీల్ వేసే వరకూ వెబ్‌కాస్టింగ్ జరుగుతుంది. నేరుగా ఈ ప్రసారం మానిటరింగ్ బృందాలకు చేరుతుంది. పోలింగ్ అనంతరం కూడా మానిటరింగ్‌పై సమగ్రంగా సంతకాలతో ధృవీకరణ ఉంటుంది. దీంతో రిగ్గింగ్, ఓట్ల దొంగతనం వంటి తప్పిదాలు తక్షణమే గుర్తించడం, నిరోధించడం సాధ్యం.ఇక రెండో కీలక మార్పు ఇదీ.. ఇప్పటి వరకు ఈవీఎం ఓట్లు సరిచూసిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరిగేది. ఇకపై ముందుగా పోస్టల్ ఓట్ల లెక్కింపు పూర్తయి చివర్లో ఈవీఎం ఓట్ల చివరి రౌండ్ కౌంటింగ్ జరుగుతుంది. పోస్టల్ ఓట్లలో అవకతవకలకు అవకాశమే లేకుండా, ఫలితాలపై ప్రభావం జరగకుండా ఉంటుంది.మూడోది అత్యంత కీలకమైనది ఇది. బుర్కా ధరించి వచ్చే మహిళా ఓటర్ల గుర్తింపుపై ప్రతిసారి వివాదం జరుగుతోంది. మిగతా సందర్భాల్లో బుర్కా తొలగించేందుకు అభ్యంతరం చెప్పని ముస్లిం మహిళలు.. పోలింగ్ కేంద్రాల్లో మాత్రం అభ్యంతరం చెబుతున్నారు. దీంతో ఈసారి అలాంట సమస్య ఉ ఒడకుండా ముస్లిం మహిళా ఓటర్ల బుర్కా తొలగించి ఓటర్ ఐడీ లేదా ఇతర గుర్తింపు కార్డుతో ముఖాన్ని పోల్చేందుకు అంగన్‌వాడీ మహిళలను నియమించారు. గుర్తింపు కార్డుతో ప్రత్యక్ష ముఖచిత్రం సరిపోలిన తర్వాతే ఓటు వేయాలని కొత్త విధానం. దీంతో ఫేక్ ఓటింగ్, ఐడెంటిటీ మోసాలను అరికట్టే అవకాశం ఉంది. ఇది బిహార్‌లో విజయవంతమైతే దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చు.ఓటరు గుర్తింపు జాబితాలో అభ్యర్థుల ఫొటోలు బ్లాక్?అండ్?వైట్ స్థానంలో కలర్ రూపంలో ఉండనున్నాయి. దీనివల్ల గుర్తుపట్టడం సులభం.ఈ విధానాలు విజయవంతమైతే, బీహార్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల నిజమైన హక్కులను రక్షించే కొత్త ఎన్నికల ప్రమాణంగా నిలుస్తాయి. ముఖ్యంగా నిరంతర వెబ్‌కాస్టింగ్, పోస్టల్ ఓట్ల క్రమబద్ధత, బుర్కా ధ్రువీకరణ ఇవి ఓటు ప్రక్రియలో పరివర్తనాత్మక మార్పులు.

## గేమ్ ఛేంజర్ గా విజయవాడ రహదారి

హైదరాబాద్,అక్టోబరు 13 తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య కేంద్రం విజయవాడ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గబోతోంది. 6-7 గంటల సమయాన్ని కేవలం 2 గంటల్లోనే చేరుకునేలా ఒక బృహత్తర ప్రాజెక్టు శరవేగంగా ముందుకు కదులుతోంది. రెండు నగరాల మధ్య కొత్త 6-లేన్ల హైవే నిర్మించడం ద్వారా రెండు నగరాల మధ్య దూరం కేవలం 2 రెండు గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. సాధారణంగా ఈ రెండు నగరాల మధ్య ప్రయాణానికి దాదాపు 5 నుండి 6 గంటల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో 235 కిలోమీటర్ల పొడవైన ఈ కొత్త మార్గం అందుబాటులోకి వస్తే, ఇది ఈ ప్రాంత కనెక్టివిటీకి ఒక గేమ్ ఛేంజర్ గా మారనుంది.ప్రస్తుతం విజయవాడ ? హైదరాబాద్ మధ్య ఔఊ 65 ఉంది. ఇది నాలుగు లేన్ల రహదారి. దీన్ని 6 లేన్లకు విస్తరించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు దీనికి మోక్షం కలుగుతోంది. ఈ జాతీయ రహదారిని 6 లేన్లకు విస్తరించడంతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో దీన్ని ప్రమాదరహితంగా తీర్చిదిద్దనున్నారు. 2 గంటల్లో ప్రయాణం సాధ్యమయ్యేలా యాక్సెస్ కంట్రోల్ ఎక్స్ ప్రెస్ హైవేని నిర్మిస్తారు. అంటే ఇరువైపులా కంచె వేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తారు. తద్వారా గరిష్ట వేగం సాధ్యమవుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ నుంచి చౌటుప్పల్, నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, మునగాల, చిల్లకల్లు, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ వరకూ ఈ రహదారి ఉంటుంది.సాధారణంగా రోడ్డు ప్రాజెక్టుల్లో ఎదురయ్యే జాప్యాలకు భిన్నంగా, ఈ మెగా ప్రాజెక్టు పనులు శరవేగంగా కదులుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లను వచ్చే ఏడాది మార్చి నాటికి ఖరారు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పనులు వేగంగా పూర్తి చేసి, రోడ్డును త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 6-లేన్ల హైవేను అత్యాధునిక ప్రమాణాలతో డిజైన్ చేస్తున్నారు. వాహనాలు సురక్షితంగా, సమర్థవంతంగా, గరిష్ట వేగంతో ప్రయాణించడానికి వీలుగా రోడ్డు నిర్మాణం జరగనుంది. తద్వారా వేగాన్ని పెంచినా, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చూసుకోవడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాలలో ఒకటి.ఈ ప్రాజెక్టు పూర్తయితే, కేవలం ప్రయాణ సౌలభ్యాన్ని మాత్రమే కాక, ఈ రెండు ప్రాంతాలు కూడా అభివృద్ధిలో గణనీయంగా మెరుగుపడతాయని అంచనా వేస్తున్నారు. దూరం, సమయం తగ్గడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం బాగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. అంతేకాక ఈ రెండు నగరాలతో పాటు మార్గం వెంబడి పెట్టుబడులు కూడా పెద్దఎత్తున తరలి వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద, ఈ కొత్త 6-లేన్ల రహదారి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, ఆర్థిక వృద్ధి, ప్రజల ప్రయాణానికి మరింత సౌలభ్యం చేకూర్చనుంది. కీలకమైన మౌలిక సదుపాయాల మార్పుకు నాంది పలకనుంది.



shutterstock.com · 2392259177

# మారిపోనున్న హైదరాబాద్ రూపురేఖలు



హైదరాబాద్,అక్టోబరు 13 మొన్నటి వరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందన్నారు.. కొత్త ప్రాజెక్టులు ఏవీ రాడం లేదన్నారు. ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పడిపోయిందని వెల్లడించారు. హైడ్రా కారణంగా విశ్వనగరం ఇమేజ్ డ్యామేజ్ అవుతోందని పేర్కొన్నారు. కానీ, కాస్త ఓపిక పట్టారు. దీంతో హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ పుంజుకుంది. విక్రయాల రేటు స్వల్పంగా పెరిగినా, నిర్మాణ అనుమతుల సంఖ్య చూస్తే మార్కెట్‌పై భారీ నమ్మకం పెరుగుతోందని స్పష్టమవుతోంది.2025 తొలి అర్ధభాగంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) మొత్తం 922 లేఅవుట్‌లు, ఆకాశహర్మ్యాల ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది. ఇదే వేగం కొనసాగితే, సంవత్సరం చివరి నాటికి అది 1,800కు పైగా చేరే అవకాశం ఉందని నగర ప్రణాళికా అధికారుల అంచనా. ఈ అప్రూవల్స్ ప్రధానంగా సమతుల్యంగా విస్తరిన ప్రాంతాలకు కేంద్రీకృతమవుతున్నాయి.

ఐటీ కారిడార్ (గచ్చిబౌలి, నానకరాం గుడా, కోండాపూర్)

శంషాబాద్, మెడ్చల్, శంకరపల్లి

ఘట్‌కేసర్ వంటి పరిసర ప్రాంతాలు

హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్?2, ఔటర్ రింగ్ రోడ్ అప్‌గ్రేడ్‌లు, రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణం వంటి పెద్ద ప్రాజెక్టులు రియల్ ఎస్టేట్ వేగాన్ని పెంచుతున్నాయి. వీటితో పాటు "ట్రిపుల్ ఆర్ ప్రాజెక్ట్"లు, కొత్త ఇండస్ట్రియల్

## ఆరు నెలల్లో 922 కొత్త ప్రాజెక్టులు

కారిడార్‌లు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలు కూడా రియల్ ఎస్టేట్ వృద్ధికి బలమైన నేపథ్యాన్ని అందిస్తున్నాయి.సమగ్ర ప్రణాళిక, వేగవంతమైన అనుమతులు, నిరంతర మౌలిక వసతుల విస్తరణతో హైదరాబాద్ ఇప్పుడు దక్షిణ భారతదేశంలో ప్రధాన రియల్ ఎస్టేట్ కేంద్రంగా మరింత స్థిరపడుతోంది. ప్రాజెక్టు అప్రూవల్స్ సంఖ్య ఈ నగరం భవిష్యత్ నగర మోడల్‌గా ఎదుగుతున్నదని సూచిస్తోంది.ప్రస్తుత అప్రూవల్స్ కేవలం నిర్మాణ దశకే పరిమితం కావడం లేదు.. ఇవి దీర్ఘకాల నగర విస్తరణకు మార్గం చూపిస్తున్నాయి. మధ్యతరగతి కొనుగోలుదారులకు సరసమైన ధరల్లో గృహాలు అందుబాటులో ఉంటే, రాబోయే కాలంలో డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఉప్పల్ నుంచి మెహిదీపట్నం వరకు..

విశ్వనగరంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్‌ను నిత్య నూతనంగా ఉంచేందుకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు పాలకులు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నగరంలో రద్దీ తగ్గింపుపై దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ఫోర్త్ సిటీ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. మూసీ పునరుజ్జీవం కోసం ప్రణాళిక రూపొందించారు. తాజాగా నగరంలో పెరుగుతున్న వాహన రద్దీ, ప్రమాదాల నేపథ్యంలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని ట్రిపుల్ఎటీ?హైదరాబాద్ సంస్థ రద్దీ కూడళ్లపై తాత్కాలిక, దీర్ఘకాలిక పరిష్కారాల కోసం అధ్యయనం ప్రారంభించింది. ఇప్పటికే 21 అత్యధిక ట్రాఫిక్ పాయింట్లను గుర్తించగా, మరిన్ని ప్రాంతాలను పరిశీలించి నివేదిక సమర్పించనుంది. ఈ ప్రాంతాల్లో స్కైవేలు, ఫుట్ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మించేలా ప్రణాళిక రూపొందిస్తారు.ఉప్పల్ జంక్షన్‌లో ట్రాఫిక్‌ను తగ్గిస్తూ మెట్రో స్టేషన్‌తో అనుసంధానించబడిన ఫుట్‌వే ఇప్పటికే మంచి ఫలితాలు ఇస్తోంది. ప్రస్తుతం మెహిదీపట్నంలో స్కైవే పనులు కొనసాగుతున్నాయి. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జేఎన్టీయూ జంక్షన్ వద్ద సర్వేలు ప్రారంభమయ్యాయి. త్వరలో మియాపూర్, ఐకియా, ఎల్బీనగర్, ఐటీ కారిడార్‌లోని 10?15 కీలక కూడళ్లలో కూడా స్కైవేలు అమలుకాబోతున్నాయి.నగరంలో రద్దీ ప్రాంతాల సంఖ్య అధికంగా ఉండగా, ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకూడదని హెచ్ఎండీఏ భావిస్తోంది. కొన్నిచోట్ల పీపీపీ విధానంలో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో మాల్స్, ఐటీ భవనాలు, మెట్రో స్టేషన్లతో నేరుగా కలుపుకునే మార్గాలు ఏర్పాటు చేయడం లక్ష్యం. ఇది పాదచారుల కదలిక సులభతరం చేయడంతో పాటు ట్రాఫిక్ ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తుంది.గత ఏడాది నగరంలో నమోదైన 1,032 పాదచారుల ప్రమాదాల్లో 400 మంది మృ చెందగా, 775 మంది గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల్లో 42 శాతం పాదచారులే ఉండటం ఈ ప్రాజెక్టులకు ప్రేరణగా మారింది. ప్రత్యేకంగా ఐటీ కారిడార్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ వరకు జరిగిన ప్రమాదాల్లో 190 మంది పాదచారులు ప్రాణాలు కోల్పోవడం అధికారులు మేల్కొన్నారు. పొడవైన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రోడ్లు దాటే ప్రమాదం నుంచి బయటపడటానికి లిఫ్టులు, ఎస్కలేటర్లతో కూడిన ఆధునిక స్కైవేలు ప్రజలకు ఉపశమనం కలిగించనున్నాయి. పాదచారుల రవాణా భద్రతను కాపాడుతూ, స్మార్ట్ సిటీ లక్ష్యానికి చేరువ కాగలదన్న ఆశతో ఈ ప్రాజెక్టులు త్వరలో రూపుదిద్దుకోనున్నాయి.

# మద్యం టెండర్లు స్పందన కరువు

హైదరాబాద్, అక్టోబరు 13 తెలంగాణలో మద్యం దుకాణాల టెండర్లకు స్పందన కరువైంది. గతంలో వేల సంఖ్యలో అప్లికేషన్లు రాగా.. ఇప్పుడు వందలు కూడా దాటని పరిస్థితి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2023లో 8 వేల 128 అప్లికేషన్లు రాగా.. ఈసారి ఇప్పటివరకు వచ్చింది 278 అప్లికేషన్స్ మాత్రమే. వనపర్తి జిల్లాలో 36 దుకాణాలకు 20 మంది మాత్రమే టెండర్ వేశారు. 25 దుకాణాలకు ఒక్కటంటే ఒక్క టెండర్ కూడా దాఖలు కాలేదు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 287 షాపులకు గాను 315 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది ఇదే జిల్లాలో 10 వేల 734 మంది టెండర్ వేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 243 వైన్ షాపులకు ఇప్పటివరకు 411 దరఖాస్తులు వచ్చాయి. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి.మద్యం షాపులకు ఈ నెల 30తో గడువు ముగియనుండడంతో గత నెల 25న ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నెల 18వరకు టెండర్లకు గడువు. ఈ నెల 23న మద్యం షాపులకు డ్రా తీయనున్నారు. అంటే.. టెండర్లకు కేవలం ఐదు రోజులే సమయం ఉంది. అయినప్పటికీ వ్యాపారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు.టెండర్లకు ఇంకా 3 రోజులే గడువు మిగిలి ఉండడంతో టెండర్ల సంఖ్య పెంచేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. మంచి రోజు, తిథిల పేరుతో ఎక్సైజ్ సిబ్బంది వాట్సప్ స్టేటస్‌లు పెడుతున్నారు. గతంలో టెండర్లు వేసిన వారికి ఫోన్లు చేసి టెండర్ల గురించి చెప్తున్నారు.లిక్కర్ టెండర్లకు ఆసక్తి చూపకపోవడానికి పలు కారణాలు ఉన్నాయని వ్యాపార వర్గాల్లో చర్చ జరుగుతోంది. టెండర్ ఫీజు గతంలో రెండు లక్షలు ఉండేది. ఇప్పుడు మూడు లక్షలకు పెంచడం ఒక కారణమైతే.. మద్యం షాపులకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించిన సమయంలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడం మరో కారణం. ఇప్పుడు ఎన్నికలు పెండింగ్‌లో పడ్డాయి. కోడ్ తొలగిపోయింది. దీంతో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# భూముల ధరలకు రెక్కలు



హైదరాబాద్, అక్టోబరు 13దేశంలో కొన్ని నెలలుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. దీంతో పేదల సంగతి అటుంచితే ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో లేకుండా పోయింది. బంగారం ఇప్పుడు ధనవంతులకు మాత్రమే అన్నట్లు పరిస్థితి మారింది. ఇక భూముల ధరలు కూడా ఇలాగే మారుతున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత భూముల ధరలు భారీగా పెరిగాయి. గత ప్రభుత్వం కూడా భూముల విలువను పెంచింది. దీంతో బంగారం లాగానే భూములు పేదలకు దూరమవుతున్నాయి. ప్రస్తుతం మధ్య తరగతికి అందుబాటులోనే ఉన్నాయి. కానీ తాజా పరిస్థితి చూస్తే మధ్య తరగతికి కూడా భూమి కొనే శక్తి లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఆదాయం కోసం తీసుకునే నిర్ణయంతో మధ్య తరగతికి భారంగా మారనుంది.తెలంగాణ రాష్ట్రం ఆస్తుల మార్కెట్ రేట్లను సమకాలీన విలువలకు సరిపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపల, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) సరిహద్దుల్లోపల, భూమి విలువలు సగటున 30% నుంచి 50% వరకు ఎగబాకనున్నాయి. ఫ్లాట్లు, అపార్ట్‌మెంట్ల విషయంలో ఈ పెరుగుదల 50% దాటవచ్చు, కొన్ని ప్రదేశాల్లో 100% నుంచి 400% వరకు కూడా చేరుకోవచ్చు. ఈ మార్పులు ఏప్రిల్ 1, 2026 నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. దీని ద్వారా స్టాంప్, రిజిస్ట్రేషన్ విభాగం అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదనలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరి, ఆమోదం కోసం వేచి ఉన్నాయి.రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడమే ఈ సవరణకు ముఖ్య కారణం. గత ఏడాది రిజిస్ట్రేషన్ ఆదాయం లక్ష్యాన్ని చేరుకోలేదు, కాబట్టి ఈ మార్పులతో రూ.10 వేల కోట్లకు పైగా అదనపు నిధులు సమకూరవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో, భూమి సముపార్జన ధరలు, బ్యాంకు అంచనాలు, బహిరంగ వేలాల ఆధారంగా విలువలను నిర్ణయించాలని సూచించారు. ఇది రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, పారదర్శకతను పెంచుతుంది, దీని వల్ల దేశీయ, విదేశీ పెట్టుబడులు పెరగవచ్చుభూముల ధరల పెంపు సామాన్యులకు భారమవుతాయి, ముఖ్యంగా గాచిబౌలి, కొండాపూర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లో భూమి కొనుగోలు ఖరీదైనదవుతుంది. అయితే, ఇది మార్కెట్‌ను స్థిరపరుస్తుంది, తప్పుడు లావాదేవీలను అరికడుతుంది. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పూర్తికి సంబంధించి భూమి విలువలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇది పట్టణాభివృద్ధికి దోహదపడుతుంది. పెట్టుబడిదారులు ముందుగానే చర్యలు తీసుకుంటే లాభాలు పొందవచ్చు. కానీ చిన్న రైతులు, మధ్యతరగతి కుటుంబాలు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు.గతంలో ఎన్నికలు, ఆర్థిక మందగమనం వల్ల ఆలస్యమైన ఈ ప్రక్రియ, ఇప్పుడు ఆర్థిక పునరుద్ధరణకు ఉపయోగపడుతుంది. అయితే, అధిక పెరుగుదల వల్ల రియల్ ఎస్టేట్ మందగించకుండా చూడాలి, దీని కోసం ప్రభుత్వం లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌లలో డిస్కౌంట్లు ఇవ్వవచ్చు.

# ఓట్ చోరీని అడ్డుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం..

## ఓట్ చోరీ పేరిట సంతకాల సేకరణ.

జమ్మికుంట, సోమవారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏఐసీసీ , పిసిసి , డిసిసి, మరియు హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ ఒడితల ప్రణవ్ బాబు, పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అవగాహన పెంచేందుకు "ఓట్ చోరీ" పేరిట సంతకాల సేకరణ కార్యక్రమం, ప్రదర్శనలు నిర్వహిస్తోంది. ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైన హక్కు. ప్రజల ఓటుతోనే ప్రభుత్వం ఏర్పడుతుంది. కానీ దేశంలో ఎన్నికల సమయంలో ఓట్లు చోరీ చేయడం, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీకి వ్యతిరేంకంగా పోరాడుతున్నారు. ఓటు చోరీతో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో దేశ ప్రజలను దయనీయమైన స్థితిలోకి నెడుతుందని.ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు. కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రజల ఓటు విలువను కాపాడే దిశగా మా పార్టీ ఈ అవగాహన కార్యక్రమం ప్రారంభించిందన్నారు.మా లక్ష్యం ప్రతి ఓటరికి తన ఓటు విలువను గుర్తు చేయడం, దాన్ని కాపాడుకోవడం. ప్రజాస్వామ్యం బలపడాలంటే ఎన్నికలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాలనిఅందుకే "ఓటు చోరీ ఆపు, ప్రజాస్వామ్యాన్ని రక్షించు, అనే నినాదంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఈ అవగాహన సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో:-కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, మేష రాజయ్య, గోరుకుంట్ల స్వామి, మర్రి వీరారెడ్డి, మూడెడ్ల రమేష్, భోగం సాయిరాం, మేకల సురేష్, గుడిశాల పరమేశ్వర్, పెద్ది శివకుమార్, మారేపల్లి ప్రశాంత్, గొడుగు మానస, రేణిగుంట్ల రవీందర్, గూడెపు ఓదెలు, గంగారం మహేష్, భోగం చిరంజీవి, భోగం పృధ్వి, జక్కు కుమార్, దంసాని తిరుపతి, రాజేందర్, బొమ్మిడి సతీష్, సప్పి రవి, మొగిలిపాక శ్రీనివాస్, బుర్ర విజయ్ కుమార్, పైడిపల్లి దేవేందర్, జంగం కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు..

# నేడు ప్రపంచ ప్రమాణాల దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని (వరల్డ్ స్టాండర్డ్స్ డే) ప్రతి సంవత్సరం అక్టోబరు 14న నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ (ఐఈటీఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో స్వచ్ఛంద ప్రమాణాలను అభివృద్ధి చేసే వేలాది మంది నిపుణుల కృషిని గుర్తుచేసుకుంటారు.1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటుచేసుకోవాలని నిర్ణయించారు. దానికి గుర్తుగా అక్టోబరు 14న పంచ ప్రమాణాల దినోత్సవం జరుపబడుతుంది. ఒక సంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పడినప్పటికీ, 1970 వరకు మొదటి ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపుకోలేదు. ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలు ఉన్నాయి. ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారులలో అవగాహన పెంచుతారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేరువరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014, అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది.1947లో భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి దానిని శాసనపరమైన సంస్థగా మార్చి, ఐ.ఎస్.ఐ ముద్రను ప్రకటించారు.

# పొంగులేటిపై వరంగల్ మంత్రులు గరం..గరం..

వరంగల్, అక్టోబరు 13మంత్రుల మధ్య వివాదం ముదురుతోంది. వరంగల్ ఎపిసోడ్ కొత్త టర్న్ తీసుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఫిర్యాదు చేశారు.తెలంగాణ మంత్రుల మధ్య చెలరేగిన వివాదంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంత్రుల మధ్య మనస్పర్థలు తమ కుటుంబ సమస్య లాంటిదన్నారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ తనతో మాట్లాడారని తెలిపారు. సమాచారం లోపం వల్ల చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని, వాటిని పెద్దవి చేసి చూపొద్దని కోరారు. సీఎం రేవంత్ తో మాట్లాడి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.మంత్రి పొంగులేటిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ తనకు ఫిర్యాదు చేశారని తెలిపిన మహేశ్ కుమార్ గౌడ్.. ఈ సమస్యను తాను, సీఎం రేవంత్ పరిష్కరిస్తామన్నారు.వరంగల్ ఎపిసోడ్ కొత్త టర్న్ తీసుకుంది. నిన్నటివరకు కొండా సురేఖ.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఫిర్యాదు ఇచ్చారని భావించారు. కానీ, కొండా సురేఖతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సీతక్క కూడా కంప్లైంట్ ఇచ్చినట్లు పీసీసీ చీఫ్ తెలిపారు. మేడారం జాతరకు సంబంధించిన అంశంలో మంత్రుల మధ్య వివాదం తలెత్తింది. మేడారం జాతర పూర్తిగా సీతక్క నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. కొండా సురేఖ దేవాదాయ శాఖ పరిధిలోకి వస్తుంది.ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ఇంఛార్జ్ మంత్రి హోదాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడ దాదాపు 71 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను తన అనుచరులకు కట్టబెట్టాలని ప్లాన్ చేశారని మహిళా మంత్రులు ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే పనులకు సంబంధించి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నారు అంటూ కంప్లైంట్ ఇచ్చారు. మంత్రి పొంగులేటిపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాయడంతో పాటు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ కి ఫిర్యాదు చేశారు మంత్రి కొండా సురేఖ.దీనిపై స్పందించిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. సీఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. మేడారం మాస్టర్?ప్లాన్‌లో భాగంగా కొనసాగుతున్న పనులను మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రుల మధ్య టెండర్ల వార్ తెరపైకి రావటంతో పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ఇద్దరు మంత్రుల మధ్య పంచాయితీ వెనుక మరో కారణం కూడా ఉందన్న టాక్ వినిపిస్తోంది. కాంట్రాక్ట్ పంపకాల్లో తేడాలవల్లే విషయం రచ్చకెక్కిందనే టాక్ నడుస్తోంది.తన జిల్లాలో..పైగా తన శాఖలో జరిగే పనుల్లో పొంగులేటి జోక్యం ఏంటని సన్నిహితుల దగ్గర కొండా సురేఖ వాపోతున్నారట. ఇదే విషయంలో అంతర్గత పోరు కాస్త ఇప్పుడు రచ్చకెక్కినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ మధ్యే మంత్రి పొన్నం చేసిన దున్నపోతు కామెంట్స్‌పై పెద్ద దుమారమే లేచింది. దళిత సంఘాలు, మంత్రి అడ్లూరి డిమాండ్‌తో పెద్ద రచ్చ అయింది.దీంతో పీసీసీ చీఫ్ ఇద్దరు మంత్రులతో మాట్లాడి..పొన్నంతో క్షమాపణ చెప్పించి..అందరూ కలిసి టిఫిన్ చేసి ఇష్యూ సమసిపోయినట్లు చెప్పుకొచ్చారు. ఆ ఇష్యూ అలా చల్లబడ్డదో లేదో ఒక్క రోజు గ్యాప్లోనే మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ వార్ వెలుగులోకి వచ్చింది. మరి ఈ వివాదానికి పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ ఎలా ఫుల్ స్టాప్ పెడుతారో చూడాలి మరి.కాగా, ఇటీవల మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం విషయంలోనూ మహేశ్ కుమార్ గౌడ్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించారు. మంత్రులు పొన్నం, అడ్లూరి మధ్య రాజీ కుదర్చడంలో ఆయన కీ రోల్ ప్లే చేశారు.

# సంక్షేమ పథకాల అమలుపై పర్యవేక్షణ చేయాలి.

జయశంకర్ భూపాలపల్లి.అక్టోబర్ 13జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు, విద్యా సంస్థలు, వసతి గృహాలు, అలాగే అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి అనంతరం సిబ్బంది బయో మెట్రిక్ హాజరు నమోదు, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పర్యవేక్షణ, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన, ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు వినియోగం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవులలో వెళ్లరాదని సూచించారు. సెలవు కొరకు మెసేజి చేయడం, టప్పాలో సెలవు దరఖాస్తు పంపడం చేయొద్దని నేరుగా కలిసి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ అధికారి సెలవులో వెళ్లారో, ఫీల్డ్ కు వెళ్లారో తెలియడం లేదని పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖల సిబ్బంది యొక్క బయోమెట్రిక్ నమోదును ఆధారంగా తీసుకుని వేతనాలు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. హాజరు సక్రమంగా ఉండేలా ప్రతి అధికారి పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులకు సందించే ఆహారం, వసతి, పరిశుభ్రత అంశాలను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, ప్రజలకు అందే ప్రయోజనాల సమీక్ష, మరియు ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని, అందరూ సమయపాలన, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టంచేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ మిల్లర్ల దోపిడీ

నిజామాబాద్, అక్టోబరు 13

వడ్లను ఆరబెట్టే స్థలాలు లేక రైతులు ప్రైవేటు మిల్లర్లను ఆశ్రయిస్తూ పచ్చి వడ్లను అమ్ముతున్నారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వడ్లను నిల్వ చేయలేక, తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించి మిల్లర్లు క్వింటాల్‌కి రూ.1,950 మాత్రమే ఇస్తున్నారు. దీనికితోడు నాలుగున్నర కిలోల తరుగు తీస్తున్నారు. లోకల్ ఏజెంట్లకు రూ.100 కమిషన్ చెల్లించి, పేమెంట్ కోసం నెల రోజుల గడువు విధిస్తున్నారు. వెంటనే డబ్బులు కావాలంటే రూ.1,000కి రూ.200 కటింగ్ చేస్తూ దోచేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో కమిషన్ ఏజెంట్లను నియమించి సుమారు లక్ష క్వింటాళ్ల వడ్లు సేకరించారుఈసారి అధిక వర్షాలు రైతులను ముంచాయి. జిల్లాలో 5.60 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, అధికంగా 4.42 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించడంతో 4 లక్షల ఎకరాల్లో సన్న వడ్లు సాగు చేశారు. సాగునీరు, బోర్లకు కరెంట్ సరఫరా మెరుగుపడటంతో వ్యవసాయ భూములన్నీ సాగులోకి వచ్చాయి.

# కూటమిలో మద్యం ప్రకంపనలు

తిరుపతి,అక్టోబరు 13 ఏపీలో నకిలీ మద్యం ప్రకంపనలు సృష్టించింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం శిబిరం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీలో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై పార్టీ వేటు వేసింది. మరో నేతపై కూడా టిడిపి హై కమాండ్ చర్యలు తీసుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అయితే నకిలీ మద్యం పై ఆరోపణలు వచ్చిన వెంటనే తాము చర్యలు తీసుకున్నామని.. ఈ నిందితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముందస్తు ఒప్పందం కుదిరింది అన్న అనుమానాలు ఉన్నాయి. అయితే ఇవేవీ పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. అయితే దీనిపై కేవలం టిడిపి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. బిజెపితో పాటు జనసేన నేతలు స్పందించకపోవడం కూటమిలో ఉన్న గ్యాప్ ను తెలియజేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే నడిచింది. ఇది ఉమ్మడి ప్రభుత్వం కావడంతో ఏ పార్టీపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. తిప్పి కొట్టాల్సిన అవసరం మూడు పార్టీలపై ఉంది. గతంలో చాలా పరిణామాల విషయంలో మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాయి. కానీ ఇప్పుడు నకిలీ మద్యం వ్యవహారంలో మాత్రం తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ దానిని అడ్డుకోవడంలో కేవలం తెలుగుదేశం మాత్రమే ముందుంటోంది. ఈ విషయంలో బిజెపితో పాటు జనసేన నేతలు పెద్దగా కలుగజేసుకోవడం లేదు. దీనిని ఛాన్స్ గా తీసుకుంటోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అదే పనిగా టిడిపి పై వ్యతిరేక ప్రచారం చేస్తోంది కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కూటమిలో తాము ఉన్నామన్న విషయాన్ని మూడు పార్టీలు మరిచిపోతున్నాయి. ఆ పార్టీపై ఆరోపణలు వచ్చాయి కదా.. తామెందుకు స్పందించాలన్న రీతిలో జనసేనతో పాటు బిజెపి నేతలు ఉన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో టిడిపి నేతల పేర్లు బయటకు వచ్చాయి. వారిపై చర్యలు తీసుకుంది పార్టీ నాయకత్వం. గత వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు భిన్నంగా చంద్రబాబు ముందుగానే చర్యలకు ఉపక్రమించారు. కానీ ఎందుకో ఈ విషయంలో జనసేనతో పాటు బిజెపి నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటోంది తెలుగుదేశం పార్టీ. ఇలానే ముందుకు సాగితే కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు రావడం ఖాయం.నకిలీ మద్యం కేసు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు పోలీసులు. కల్తీ మద్యం కేసులో కింగ్ పిన్ జనార్ధన్ రావు 2012 నుండి లిక్కర్ వ్యాపారం ప్రారంభించారు. ఒౌఖీ బార్ ను నిర్వహిస్తున్నారు. లాభాలు వస్తున్న సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో హైవే మీద ఉన్న ఒౌఖీ బార్ ఇతర ప్రదేశానికి మార్చారు. వ్యాపారంలో పోటీ పెరగడం, దీనికి కరోనా తోడవడంతో 2021 వరకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. 2021 నుండి నకిలీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించారు.మొట్టమొదటిగా హైదరాబాద్ నిజాంపేటలో ఒక గది అద్దెకి తీసుకొని కల్తీ మద్యం తయారీ చేశారు. మద్యాన్ని 35 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలో నింపి.. నకిలీ ఇన్వాయిస్ లతో విజయవాడ ఇబ్రహీంపట్నం పంపించే వాడు. అక్రమ మద్యం డబ్బాలపై ఫినాయిల్ స్టిక్కర్ వేసి ఆర్టీసీ కొరియర్ ద్వారా ఇబ్రహీంపట్నం చేరవేసే వాడు. ప్లాస్టిక్ డబ్బాల్లో మద్యం ఉన్నా ఎటువంటి అనుమానం తలెత్తేది కాదు. కేసులో ం5 నిందితుడు హాజీ దాన్ని రిసీవ్ చేసుకునే వాడు. ఈ అక్రమ మద్యాన్ని లీటర్ బాటిల్ లో తన బార్ లో లూస్ విక్రయాలు చేయటం వల్ల పెద్దగా అనుమానం కలగలేదని రిమాండ్ రిపోర్టులో పొందుపరిచారు.2022లో ఇ 7 పేరుతో మరో ఆరుగురితో కలిసి హైదరాబాద్ లో మరో కొత్త బార్ ప్రారంభించాడు జనార్ధన్. అక్కడి నుండి 35 లీటర్ల బాటిల్స్ లో అక్రమ మద్యం తీసుకొచ్చి ఇబ్రహీంపట్నం ఒౌఖీ బార్ లో అమ్మడం జరిగింది. 2023 జనవరిలో ఆరుగురు భాగస్వాములతో కలిసి గోవా వెళ్లాడు జనార్ధన్ రావు.గోవాలో తెలుగు వ్యక్తి (ఈ కేసులో ం3) బాలాజీ లిక్కర్ స్టోర్ లో జనార్ధన్ కు పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి ఇద్దరూ రెగ్యులర్ టచ్ లో ఉన్నారు. ఏపీ లో లిక్కర్ ధరలు ఎక్కువగా ఉండడంతో గోవా నుండి ఖరీదైన లిక్కర్ బ్రాండ్ కొనుగోలు చేస్తున్నారని జనార్ధన్ కు చెప్పాడు బాలాజీ.

గోవాలో దొరుకుతున్న ఖరీదైన మద్యం మాదిరి నకిలీ మద్యాన్ని ఏపీకి పంపిస్తానని జనార్ధన్ కు ప్రతిపాదించాడు బాలాజీ.డిస్టలరీస్ తో బాలాజీకున్న పరిచయాలతో క్యారమిల్, స్పిరిట్ ఇతర ముడి పదార్థాలు పంపగా 2023 నుండి ఇబ్రహీంపట్నం ఒౌఖీ బార్ లో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. 2023 ఏప్రిల్ నుండి కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించాడు జనార్ధన్ రావు. నకిలీ లేబుల్స్ కేసులో ం4గా ఉన్న రవి హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు. బాటిల్స్ మూతలు హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు దారబోయిన ప్రసాద్.బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నుండి ఏపీకి జనార్ధన్ కు ఐరిష్ వ్యాన్ లో సరఫరా చేశాడు బాలాజీ. ఒౌఖీ బార్ లో ఒకరోజు ఉండి కల్తీ మద్యం కోసం మిశ్రమం తయారు చేశాడు బాలాజీ. తర్వాత మిశ్రమం సాయంతో జనార్ధన్ రావు సోదరుడు జగన్ మోహన్ మంజీర విస్కీ, కేరళ మార్ట్ విస్కీ, ఓల్డ్ అడ్మినరల్, క్లాసిక్ బ్లూ వంటి కల్తీ మద్యం తయారు చేశాడు.మొదట కల్తీ మద్యం బాటిల్స్ ఒౌఖీ బార్ లో నే విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్ పై 40 రూపాయలు లాభం గడించాన జనార్ధన్ రావు. 2024 ఎన్నికల సమయంలో నిఘా పెరగడంతో బాలాజీ స్పిరిట్ సరఫరా చేయలేదు. కొత్తగా ప్రైవేట్ మద్యం దుకాణాలు తెరవడంతో కల్తీ మద్యం కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేశాడు జనార్ధన్ రావు. తంబళపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికి జనార్ధన్ రావు స్నేహితుడు. టీడీపీ నేత జయచంద్రారెడ్డి అనుచరుడు సురేంద్ర నాయుడు, జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్ వైన్ షాపులు కొనుగోలు చేశారు. ములకలచెరువుకు చెందిన బాలగిరి సిద్దా ద్వారా రాజేష్, సురేంద్రతో స్నేహం చేశాడు జనార్ధన్ రావు. వారికి మద్యం వ్యాపారంలో అనుభవం లేకపోవడంతో వ్యాపారంలో నష్టం చవిచూశారు. దాంతో షాపులు జనార్ధనరావు పర్యవేక్షణ చేయమన్నారు.2025 మే, జూన్ లో ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. అదే సమయంలో ఇబ్రహీంపట్నంలో కూడా కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించి విక్రయాలు జరిపాడు. జయచంద్రారెడ్డి ఆఫ్రికాలో ఉన్నాడని తెలిసి అక్కడికి గత నెల 25న వెళ్ళాడు జనార్ధన్ రావు. ఆఫ్రికాలోని రువాండలో జనార్ధన్ ఉన్న సమయంలో ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారీపై దాడులు నిర్వహించారు. అది తెలుసుకుని జనార్ధన్ ఇండియాకు వచ్చాడు" అని రిపోర్టులో పొందుపరిచారు.

## పాలిటిక్స్ కి రాయపాటి ఫ్యామిలీ దూరం

గుంటూరు,అక్టోబరు 13 రాజకీయంగా ఒక వెలుగు వెలిగిన చాలా కుటుంబాలు తర్వాత కనుమరుగయ్యాయి. అటువంటి జాబితాలో చాలా కుటుంబాలు ఉన్నాయి. అయితే గుంటూరు జిల్లాలో తనకంటూ రాజకీయం చేసిన రాయపాటి కుటుంబం ఇప్పుడు.. స్వచ్ఛంద విరమణ చేయాల్సి వచ్చింది. ఆ పరిస్థితులు దాపురించాయి. చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ్యసభలో అడుగుపెట్టారు రాయపాటి సాంబశివరావు. తెలుగుదేశం ప్రభంజనంలో సైతం ఆయన గెలిచిన సందర్భాలు ఉన్నాయి. అయితే రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్ళింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో టిడిపిలోకి వచ్చారు రాయపాటి. ఒకసారి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఎన్నికల్లో ఆయనకు కానీ.. కుటుంబానికి కానీ ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు చంద్రబాబు. దీంతో ఎన్నికలకు ముందు రాయపాటి కుమారుడు టిడిపి నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చినా ఆ కుటుంబానికి ఎటువంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. అందుకే ఆ కుటుంబం పూర్తిగా రాజకీయాలనుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.1982లో తెలుగుదేశం పార్టీ ( ఆవిర్భవించింది. ఆ సమయంలో యువజన కాంగ్రెస్ లో ఉన్నారు రాయపాటి సాంబశివరావు. కమ్మ సామాజిక వర్గం నేత కావడంతో ఆయనను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ. తొలిసారిగా రాజ్యసభకు నామినేట్ చేసింది. అప్పుడు ఆయన వయసు కేవలం 39 సంవత్సరాలు మాత్రమే. అటు తరువాత కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నేతగా ఎదిగారు రాయపాటి. 1996, 1998, 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా గెలిచారు. 2014లో టిడిపి తరఫున పోటీ చేసి మరోసారి పార్లమెంట్ సభ్యులు అయ్యారు. 2019లో టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో తనతో పాటు తన కుమారులను పోటీ చేయించాలని చూశారు. కానీ మారిన సమీకరణ నేపథ్యంలో చంద్రబాబు చాన్స్ ఇవ్వలేదు. 2024 ఎన్నికల్లో రాయపాటి సాంబశివరావు నరసారావు పేట పార్లమెంట్ సీటును ఆశించారు. గుంటూరు నుంచి కూడా అవకాశం కోరారు. కుమారుడు రంగారావుకు సత్తెనపల్లి టికెట్ అడిగారు. కానీ సత్తెనపల్లి నుంచి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కు ఛాన్స్ దక్కింది. గుంటూరు నుంచి పారిశ్రామికవేత్త పెమ్మసాని చంద్రశేఖర్ కు అవకాశం ఇచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలకు అవకాశం ఇచ్చారు. దీంతో రాయపాటి కుమారుడు రంగారావు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతోంది. కానీ ఇంతవరకు రాయపాటి సాంబశివరావుకు ఎటువంటి పిలుపు లేదు. దీంతో రాజకీయాలనుంచి నిష్క్రమించడమే మేలని ఆ కుటుంబం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చూడాలి వారి నిర్ణయం ఎలా ఉంటుందో?

## వైసీపీ నేతల్లో అసంతృప్తులు

విజయవాడ,అక్టోబరు 13 ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిస్థితులు క్షణం క్షణం మారిపోతున్నాయి. ఏపీలో ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడంతో ఆ పార్టీలో కీలకంగా పనిచేసిన పలువురు నేతలు అధికార కూటమి వైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో ఆ పార్టీ భవిష్యత్తు లేదని భావించిన నేతలు, వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ స్థిరత్వం కోసం టిడిపి జనసేన పార్టీలలో చేరారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారినట్లు తెలుస్తోంది. తాజాగా ఆ నేతల్లో కొందరు మళ్లీ వైసీపీ వైపు మొగ్గుచూపుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.జిల్లాల వారీగా చూస్తే, వైసీపీని విడిచి వెళ్లిన వారిలో చాలా మంది కొత్త పార్టీల్లో సరైన గుర్తింపు పొందలేదనే భావన కలిగింది. ముఖ్యంగా మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి , ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ వంటి నేతలకు కూటమి ప్రభుత్వంలో పెద్దగా ప్రాధాన్యం దక్కలేదని అంటున్నారు. ఒకప్పుడు జిల్లాల్లో ప్రభావవంతమైన నేతలుగా ఉన్న వీరు ఇప్పుడు కొత్త పార్టీల్లో రెండో శ్రేణి నేతలుగా మారిపోయిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యేలు ఉదయభాను, కిలారు రోశయ్య , పెండెం దొరబాబు వంటి వారు తమ స్థాయిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా, పార్టీ అంచనాలకు తగ్గ గుర్తింపు అందలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉదయభాను ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడిగా పని చేస్తున్నప్పటికీ, పెద్దగా రాజకీయ ప్రభావం చూపలేకపోయారు. ఇదే సమయంలో దొరబాబు పిఠాపురం ప్రాంతంలో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ, ఆయనకూ పెద్దగా అవకాశాలు రాలేదు.వైసీపీకి చాలా కాలం సన్నిహితుడిగా ఉన్న మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి అయితే రాజకీయ సన్యాసం ప్రకటించి పూర్తిగా పార్టీకి దూరమయ్యారు. కానీ పార్టీని విడిచి వెళ్లిన ఇతర నేతలు మాత్రం ఇప్పుడు మళ్లీ పాత గూటికి చేరాలా అనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే వైసీపీ నాయకులతో అనధికారికంగా సంప్రదింపులు ప్రారంభించినట్టు చెబుతున్నారు. మరికొందరు మాత్రం జగన్ మోహన్ రెడ్డి నుంచి ఆహ్వానం వస్తే తిరిగి చేరతామని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ నేతల పరిస్థితి "ముందుకెళ్తే నుయ్యి, వెనక్కి వస్తే గొయ్యి" అన్నట్లు మారింది. కొత్త పార్టీల విధానం, పనితీరు తమ రాజకీయ ధోరణికి సరిపోకపోవడం వల్ల వారు అసహనంతో ఉన్నారని చెబుతున్నారు. తమ గత రాజకీయ జీవితం వైసీపీ, అంతకు ముందు కాంగ్రెస్ వాతావరణంలో సాగిందని, ఇప్పుడు కూటమి పార్టీల ధోరణి పూర్తిగా భిన్నంగా ఉందని కొందరు సన్నిహితుల వద్ద వాపోతున్నారని సమాచారం.ఇలా, ఈ రాజకీయ వలసదారుల భవిష్యత్తు ఏ దిశలో సాగుతుందో, నిజంగా ఎవరైనా మళ్లీ వైసీపీలో చేరుతారా లేదా అన్నది చూడాల్సిందే. కానీ ఈ ప్రచారం మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తావిస్తోంది.

## గొట్టిపాటికి కలిసి రాని కాలం

విజయవాడ,అక్టోబరు 13 కొందరు మంత్రుల తీరుతో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం ఫైర్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా విద్యుత్ శాఖపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల చార్జీలు తగ్గించిన సంగతి తెలిసిందే. ట్రూ డౌన్ పేరిట రాష్ట్ర



ప్రభుత్వం చార్జీలను తగ్గించింది. చార్జీలు తగ్గించడం ఉమ్మడి ఏపీలో ఇదే తొలిసారి. కానీ దీనిపై విద్యుత్ శాఖ ప్రజల్లోకి బలంగా వెళ్లకపోవడంపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున చార్జీలు తగ్గిస్తే ప్రచారం చేసుకోకపోతే ఎలా అంటూ క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుంటే ఏం చేస్తున్నారు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను చంద్రబాబు మందలించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి క్యాబినెట్ సమావేశం జరిగిన ప్రతిసారి మంత్రుల వ్యవహార శైలి చర్చకు వస్తోంది. కొంతమంది మంత్రులకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరుగుతోంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు మాత్రమే అవుతోంది. సాధారణంగా మంత్రివర్గ విస్తరణ అనేది రెండేళ్లకు ఒకసారి జరుపుతారు. గత వైసిపి ప్రభుత్వం అయితే అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత విస్తరణ చేపట్టింది. కానీ చంద్రబాబు సర్కార్లో అధికారంలోకి వచ్చిన మూడు నెలల తరువాత నుంచి వింత ప్రచారం జరిగింది. మంత్రుల మార్పు ఉంటుందన్నది దాని సారాంశం. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది.అయితే తాజాగా విద్యుత్ చార్జీలకు సంబంధించి ప్రజలకు చెప్పుకోవడంలో విఫలమయ్యా మన అసంతృప్తి చంద్రబాబులో కనిపిస్తోంది. దీనిపై సంబంధిత మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే క్యాబినెట్ సమావేశం జరిగిన ప్రతిసారి ఇటువంటి ప్రచారం జరగడం సర్వసాధారణంగా మారింది. ఇందులో ఎంత మాత్రం నిజం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, కోస్తా, రాయలసీమ జిల్లాల నుంచి నలుగురు మంత్రులపై వేటు అని ఎప్పటినుంచో ప్రచారం సాగిస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం అటువంటి చర్యలకు దిగలేదు. ఇప్పుడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై వేటు అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే రాజకీయంగా ఆయన బలమైన నేత. ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకునే అవకాశమే లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## జాతీయ రహదారిపై వ్యతిరేకలో దిశలో ప్రయాణం అత్యంత ప్రమాదకరం.

ఆలమూరు. (కొత్తపేట)జాతీయ రహదారిపై వ్యతిరేక దిశలో ప్రయాణం అత్యంత ప్రమాదకరమైందని, జాతీయ రహదారుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆలమూరు ఎస్సై జి నరేష్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో అధికంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను (బ్లాక్ స్పాట్) గుర్తించి ఆ ప్రాంతాల్లో ఆదివారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా మూలస్థాన అగ్రహారం, చొప్పెల్ల, చెముడులంక, మడికి సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ముమ్మర తనిఖీలు నిర్వహించి ఇటువంటి ప్రయాణ వలన జరిగే ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన జరిగే దుష్ఫలితాలు పై వాహనదారులు వివరించారు. అనంతరం మద్యం సేవించి (డ్రంక్ అండ్ డ్రైవ్), వ్యతిరేక దిశలో వస్తున్న పలువురు వాహనదారులపై కేసులను నమోదు చేసి అపరాధ రుసుం విధించారు. ఈ దాడుల్లో ఆలమూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు హైవే పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేదిక్ యూనివర్సిటీ లో చిరుత సంచారంస

తిరుపతి,ఆదివారం రాత్రి వేదిక్ యూనివర్సిటీ హాస్టల్ వద్ద చిరుత సంచరించింది. హాస్టల్లోని విద్యార్థులు చిరుతను చూసి భయాందోళనకు గురయ్యారు. మూడు రోజులుగా ఎస్ వి యూనివర్సిటీ వేదిక్ యూనివర్సిటీ ప్రాంతాలలోనే చిరుత సంచరిస్తోంది. అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సిబ్బందికి ఫారెస్ట్ అధికారులు సూచనలు చేసారు.

## 15 నెలల్లో ఏడు ప్లాంట్లు.. కంపెనీలను ఆకర్షిస్తున్న జిల్లా..

కర్నూలు ,అక్టోబరు 13 ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే గత 15 నెలల కాలంలో ఏపీలో 12 వేలకోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థ ముందుకు వచ్చాయి. తాజాగా కర్నూలు జిల్లాలో రిలయన్స్ సంస్థ రూ.1700 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోనే ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు కానుండటం విశేషం.ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గత 15 నెలల కాలంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చినట్లు లెక్కలు చెప్తున్నాయి. ఏపీలో 12 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయి. ఇందులో ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కర్నూలు జిల్లాలో రూ.1700 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనుంది.మరోవైపు ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. ఈ 15 నెలల కాలంలో ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు కర్నూలులోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభం కావటం విశేషం. ఇటు హైదరాబాద్, అటు బెంగళూరుకు సమాన దూరంలో ఉండటం కర్నూలు జిల్లాకు కలిసి వస్తోంది. కర్నూలు నుంచి హైదరాబాద్ రోడ్డు మార్గంలో రావాలంటే మూడు గంటలు సమయం పడుతుంది. అలాగే కర్నూలు నుంచి బెంగళూరుకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు గంటలు పడుతుంది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లావైపు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. రోడ్డు మార్గం ద్వారా ఉత్పత్తుల రవాణా సులభంగా, వేగంగా జరపవచ్చనే ఆలోచనతో కర్నూలు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది.కర్నూలు జిల్లాలోని ఓర్వకల్‌లో సాఫ్ట్ డ్రింక్స్, పండ్ల రసాల ప్లాంట్ ఏర్పాటు చేయాలనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతిపాదనను ఏపీ కేబినెట్ ఇటీవల ఆమోదించింది. ఈ ప్లాంట్‌ను దాదాపు రూ.1,700 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 1,200 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. పశువుల దాణా, గోతాముల తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 11 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ కంపెనీ దాదాపు రూ. 450 కోట్లతో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది.కుప్పం నియోజకవర్గంలో రూ.250 కోట్లతో మహిళా స్వయం సహాయక బృందం పాడి, పశువుల దాణా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. అలాగే కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో రూ.430 కోట్లతో మదర్ డెయిరీ పండ్ల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే ఏస్ ఇంటర్నేషనల్ రూ.750 కోట్లతో కుప్పం నియోజకవర్గంలో భారీ డెయిరీని ఏర్పాటు చేస్తోంది.మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. పామాయిల్ తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి రూ.250 కోట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిఫైనరీ ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. ఏబీఎస్ ప్రోటీన్స్ అనే సంస్థ రూ.400 కోట్లతో ఏపీలో చికెన్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిందని వెల్లడించారు.

## పత్తి పొలాల్లో దొంగలు పడ్డారు

కర్నూలు ,అక్టోబరు 13 పంట పొలాలు బాగా పూసి, పత్తి కాయలు తెల్లగా మారుతుంటే? కొందరికి ఆ పంటను చూసి అసూయ పుడుతుంది. అందుకే చాలా మంది రైతులు దిష్టిబొమ్మలు పెట్టి పంటను కాపాడుకుంటారు.కానీ కర్నూల్ జిల్లాలోని కోసగి ఊరికి చెందిన రైతు కోసిగయ్యకు ఆ అవకాశం కూడా లేకపోయింది. ఎకరం 50 సెంట్ల భూమిలో పత్తి వేసి, దానికి పెట్టుబడి కింద లక్షా యాభై వేలు ఖర్చు చేశాడు. మంచి పంట వచ్చింది. అప్పులు తీరిపోతాయని, కొంత ఊపిరి పీల్చుకుంటానని అనుకున్నాడు. ముందు రోజు వెళ్లి పండిన పంట చూసుకుని.. ఇక కోయిద్దాం అని కూలోళ్లను కూడా మాట్లాడుకున్నాయి. తెల్లారి వెళ్లి చూస్తే చేనులో పత్తి అంతా మాయమైంది మొత్తం పత్తిని ఎవరో రాత్రికి రాత్రే దోచుకుపోయారు.ఇంట్లో అందరం కష్టపడి పంట వేసాం. వానలతో కొంత నష్టం వచ్చినా, చివరికి బాగానే పండింది.

# అన్ని వంటనూనెల కన్నా ఇదే ది బెస్ట్ కుకింగ్ ఆయిల్!



ఆరోగ్యంగా ఉండాలంటే మనం తీసుకునే ఆహారంతో పాటు మనం వాడే వంట నూనె విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. ఏం వంట నూనె ఉపయోగిస్తే మంచిది అనేది తెలుసుకోవాలి. ప్రస్తుతం మనం రైస్ బ్రాన్ ఆయిల్ గురించి తెలుసుకుందాం. రైస్ బ్రాన్ ఆయిల్, ఇతర వంట నూనెలతో పోలిస్తే, దాని పోషక గుణాల వల్ల చాలా ఎక్కువ మంది దీనిని వాడుతున్నారు. రైస్ బ్రాన్ ఆయిల్ తో ఆరోగ్య ప్రయోజనాలు బియ్యం గింజల పై పొర నుండి తీసిన ఈ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో మోనోఅన్‌సాచురేటెడ్, పాలీఅన్‌సాచురేటెడ్, సాచురేటెడ్ కొవ్వులు సరైన నిష్పత్తిలో ఉండటం వల్ల ఇది వంటకు మరింత ఆరోగ్యకరమైన ఎంపికగా మారుతుంది. ఈ నూనెలో ఒరిజానాల్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒరిజానాల్ రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండె ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. రైస్ బ్రాన్ ఆయిల్ తో వంట లకు సహజ రుచి రైస్ బ్రాన్ ఆయిల్ లో విటమిన్ ఇ ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తూ కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. రైస్ బ్రాన్ ఆయిల్ వేయించడం, బేకింగ్ వంటి అనేక వంట పద్ధతులకు చాలా అనుకూలంగా ఉంటుంది. దీని రుచి చాలా మృదువుగా ఉంటుంది. వంటకాలపై ఎటువంటి ప్రభావం చూపదు. పైగా, రైస్ బ్రాన్ ఆయిల్ పదార్థాల సహజ రుచిని మరింత పెంచడానికి సహాయపడుతుంది. ఈ ఆయిల్స్ తో పోలిస్తే రైస్ బ్రాన్ ఆయిల్ బెస్ట్ ఇది అతి తక్కువ ధరలో మన గుండెకు ఆరోగ్య ప్రయోజనాలను అందించే నూనె. ఆలివ్ ఆయిల్ తో పోలిస్తే, రైస్ బ్రాన్ ఆయిల్ ధర తక్కువ. కొబ్బరి నూనెలా కాకుండా, ఇందులో కొవ్వుల నిష్పత్తి మెరుగ్గా ఉంటుంది, ఇది శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. సన్‌ఫ్లవర్ ఆయిల్‌లో ఒరిజానాల్ వంటి సమ్మేళనాలు ఉండవు. కనుక సన్ఫ్లవర్ ఆయిల్, ఆలివ్ ఆయిల్ తో పోల్చి చూస్తే రైస్ బ్రాన్ ఆయిల్ మంచిది. ఆరోగ్యానికి , పర్యావరణానికి మేలు చేసే ఆయిల్ రోజువారీ వంటకాల్లో రైస్ బ్రాన్ ఆయిల్ ను వాడటం వల్ల రుచి గానీ, నాణ్యత గానీ తగ్గకుండా పోషక విలువలను పెంచుకోవచ్చు. ఇది మన ఆరోగ్యానికి దోహదం చేయడమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు చేస్తుంది. ధాన్యం పొట్టు వ్యర్థాలతో తీసే ఈ నూనె పర్యావరణ పరిరక్షణలోనూ భాగస్వామ్యం తీసుకుంటుంది.

# గట్ హెల్త్ కు బెస్ట్ ఫుడ్స్ – ఎన్నో సమస్యలకు పరిష్కారం..!!



ఆరోగ్యం గా ఉండాలంటే శరీరానికి పోషకాలు అవసరం. మనం తీసుకునే ఆహారం జీర్ణమై శరీరానికి శక్తిని ఇవ్వటంలో జీర్ణ వ్యవస్థ ప్రధాన భూమిక పోషిస్తోంది. కడుపు ఆరోగ్యం బాగుంటేనే శరీరం పూర్తి ఫిట్ గా.. అన్ని రకాల శక్తి అందుతుంది. ఏ మాత్రం జీర్ణవ్యవస్థ సక్రమంగా లేకపోయినా.. శరీరం లో ఎన్నో సమస్యలు మొదలవుతాయి. జీర్ణవ్యవస్థ బాగుండాలంటే గట్ ఆహారం చాలా అవసరం. దీని ద్వారా పూర్తిగా జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. జీర్ణ క్రియను మెరుగు పర్చేందుకు కొన్ని ఫుడ్స్ ను తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణవ్యవస్థను గట్ అని కూడా పిలుస్తారు. ఇది కడుపు, ప్రేగులు మరియు పెద్దప్రేగులను కలిగి ఉంటుంది. జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేయకపోవటానికి అనేక కారణాలు ఉంటాయి. అందులో అధిక యాంటీ బయోటిక్స్ వినియోగం.. ఒత్తిడి.. నిద్ర లేకపోవటం.. శారీరక వ్యాయామ లేమి.. ప్రాసెస్ చేసిన ఆహారం తీసుకోవటం వంటివి కారణాలుగా చెబుతున్నారు. ఆరోగ్యకరమైన గట్ నిర్వహణ కోసం పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, బీన్స్, గింజలు, తృణధాన్యాలు వంటివి అవసరం. ఎక్కువగా ఫైబర్ ఆహారం జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. పప్పులు, గింజలు, ధాన్యాలు లేదా గింజలు వంటి ఎంపిక చేసిన కూరగాయల వేరియంట్‌లలో లభించే ప్రీబయోటిక్ ఫైబర్‌ల నుండి గట్ ఆరోగ్యం చాలా వరకు ప్రయోజనం పొందవచ్చు. పండ్లు మరియు కూరగాయల ద్వారా శరీరానికి కావాల్సిన విటమిన్లు, ఖనిజాలు మరియు ఆరోగ్యాన్ని ఇచ్చే పదార్థాలు లభిస్తాయి. తిరుమల కొండకు ఉచిత ప్రయాణం, పరిమితం – ఇక ఫ్రీ బస్సులో ఇవి తప్పనిసరి..!!ర్ణవ్యవస్థలో ప్రేగులకు నీరు తప్పనిసరి. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంతో పాటు పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది మరియు మలాన్ని మృదువుగా చేస్తుంది. మూలికలు, సుగంధ ద్రవ్యాలు, రంగు రంగుల పండ్లు మరియు కూరగాయలు, గింజలు మరియు గింజలు, గ్రీన్ – బ్లాక్ టీ, కాఫీ, కోకో మరియు డార్క్ చాక్లెట్ వంటి పాలీఫెనాల్స్ అధికంగా ఉండే ఆహారాలు గట్ మైక్రోబయోమ్ కు మేలు చేస్తాయి. పెరుగు, కిమ్చి, సౌర్‌క్రాట్, కేఫీర్, కొంబుచా మరియు టేంపే వంటి పులియబెట్టిన ఆహారాలు జీర్ణ ఆరోగ్యంకు ప్రయోజనకరం. ధ్యానం, నడక, తగినంత నిద్ర, ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. వీటి ద్వారా జీర్ణ వ్యవస్థను బలోపేతం చేసుకుంటే.. శరీరం బలంగా.. ఆరోగ్యంగా ఉంటుంది. ఇతరత్రా సమస్యల పరిష్కారానికి మేలు చేస్తుంది.



# డయాబెటిస్ పేషెంట్స్ రాగిజావ ఎక్కువగా తాగుతున్నారా?

డయాబెటిస్.. ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి. ప్రతి పదిమందిలో ఐదుగురు డయాబెటిస్ బాధితులు ఉంటున్నారంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. డయాబెటిస్ ను పట్టించుకోకపోతే మనకు తెలియకుండానే మన ప్రాణాలను హరిస్తుంది. డయాబెటిస్ తో బాధపడేవారు మందులు తీసుకోవడంతో పాటు ముఖ్యంగా లైఫ్ స్టైల్ చేంజ్ చేసుకోవడం చాలా అవసరం. అన్నానికి బదులుగా రాగిజావ తినే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించడం, ప్రతిరోజు వ్యాయామం చేయడం, యోగ సాధన చేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రతిరోజు ఏడు నుండి ఎనిమిది గంటల పాటు నిద్రపోవడం ఎంతో అవసరం. ఇక్కడ డయాబెటిస్ తో బాధపడేవారు డయాబెటిస్ ను కంట్రోల్ చేసుకోవడం కోసం చాలామంది అన్నానికి బదులుగా రాగిజావ ను తీసుకుంటున్నారు. రాగి జావతో డయాబెటిస్ బాధితులకు ప్రయోజనం కలుగుతుందా? అయితే రాగిజావ ని తీసుకోవడం మంచిదేనా? రాగి జావతో



డయాబెటిస్ బాధితులకు ప్రయోజనం కలుగుతుందా అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. రాగులలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అంతేకాదు తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. అటువంటి రాగులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి. రాగులలో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణక్రియ మందగిస్తుంది. మధుమేహం ఉన్నవారికి ఇది మేలు చేస్తుందా? ఇది రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరగడానికి సహాయపడుతుంది. కాబట్టి ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుందని చెప్పవచ్చు. ఇక్కడ చెక్కర స్థాయిలను వేగంగా రాగులు పెంచకపోవడం వల్ల, మధుమేహం ఉన్నవారు నిరభ్యంతరంగా తీసుకోవచ్చు. అయితే రాగిజావ ని తీసుకోవడంలో ఒక ప్రమాదం కూడా ఉంది. రాగి జావను మితంగా తీసుకుంటే అది మన బ్లడ్ షుగర్ లెవల్స్ ను కంట్రోల్ చేస్తుంది. మోతాదు కంటే ఎక్కువగా తీసుకుంటే డేంజర్ రాగి జావ ని తీసుకుంటే ఏమి కాదు అన్న ఉద్దేశంతో దానిని మోతాదు కంటే ఎక్కువగా తీసుకుంటే మళ్లీ అది మన బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగడానికి కారణమవుతుంది. పచ్చ జొన్నలు, సజ్జలు, కొర్రలు, ఒంద్రు కొర్రలు వంటి వాటితో పోల్చి చూస్తే రాగులు కాస్త త్వరగా షుగర్ లెవెల్స్ పెంచుతాయని చెప్పవచ్చు. రాగిజావ తీసుకోవాలంటే ఇలా చెయ్యండి కాబట్టి రాగిజావ ని తీసుకోవాలనుకునే వారు మితంగా తీసుకుంటే మంచిది. మీ ఆహారంలో మీరు రాగిజావ ను చేర్చాలి అనుకుంటే, మీ డయాబెటిస్ కు సంబంధించి చికిత్స తీసుకుంటున్న వైద్య నిపుణులతో సంప్రదించి ఆయన సూచన మేరకు తీసుకోవడం మంచిది.

# ఒత్తిడి ఉపశమనం, ప్రశాంతమైన నిద్ర.. ఈ ఒక్కటి ట్రై చెయ్యండి!

వంటింట్లో వెల్లుల్లిని చాలా ప్రధానంగా భావిస్తాము. నిత్యం మనం చేసే వంటలలో కూడా వెల్లుల్లి పాత్ర చాలా ఉంటుంది. వెల్లుల్లిలో మన శరీరానికి ఆరోగ్యాన్నిచ్చే అనేక మంచి గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా వెల్లుల్లి నిద్రలేమి లక్షణాలను తగ్గించడంలో ఎంతగానో సహాయం చేస్తుంది. ఇటీవల జరిగిన అధ్యయనాలు వెల్లుల్లి యొక్క సహజ సమ్మేళనాలు నిద్ర నాణ్యతను మెరుగుపరచగలవని సూచిస్తున్నాయి. నిద్ర సమస్యలతో బాధపడుతున్న అనేక మంది వెల్లుల్లి తో నిద్రలో మెరుగుదలను చూసినట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లి ప్రయోజనాలు వెల్లుల్లిలో విటమిన్లు అ, ః6, మాంగనీస్, మరియు కాల్షియం, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్లు ఇ, ఐ వంటి అనేక ఖనిజాలు ఉంటాయి. ఇది కాకుండా, వెల్లుల్లిలో అల్లిసిన్ వంటి శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ




ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటాయి. వెల్లుల్లిలో అలిసిన్ ఉంటుంది. ఇది వ్యాధినిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. మన ఇళ్ళలో ఉండే ఈ చిన్నగింజల్లో నూరు ఆరోగ్య ప్రయోజనాలు" వెల్లుల్లితో నిద్ర నాణ్యత.. అధ్యయన ఫలితాలు ఈ లక్షణాలు నిద్రలేమికి సాధారణ కారణాలైన ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడవచ్చు. అదనంగా, వెల్లుల్లి యొక్క యాంటీఆక్సిడెంట్లు మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించగలవు, ఇది మెరుగైన నిద్రని ఇస్తుంది. అధ్యయనం ప్రకారం నిద్ర వ్యవధి మరియు నాణ్యతను మెరుగుపరచడంలో వెల్లుల్లి గణనీయమైన పాత్రను కలిగి ఉంది. రాత్రివేళ ఆహారంలో వెల్లుల్లిని చేర్చిన తర్వాత నిద్రపోయేవారు తక్కువ అంతరాయాలతో ఎక్కువ సేపు నిద్ర పోయారు.. అమృతం విషం" రాత్రి పడుకోబోయే ముందు వెల్లుల్లి మంచి నిద్రనిస్తుంది కనుక వెల్లుల్లి మన నిద్రకు దోహదం చేసే గొప్ప గుణాలు కలిగి ఉందని నమ్మవచ్చనే అభిప్రాయం ఉంది. రోజువారీ భోజనాలలో వెల్లుల్లిని చేర్చడం మంచిది. మన ఆరోగ్యానికి ఇది ఒక ఖర్చు తక్కువ విధానం. ఇది వివిధ వంటకాలలో వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు. ఆహారంలో భాగంగా దీనిని తీసుకోవడం నిద్రకు మాత్రమే కాదు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలిగిస్తుంది. ఏది ఏమైనా రాత్రి పడుకోబోయే ముందు వెల్లుల్లిని తీసుకోవడం మంచి నిద్రకు దోహదం చేస్తుందని అధ్యయనం నిద్రలేమితో బాధపడే వారికి ఒక మంచి శుభవార్త చెప్పినట్టే భావించాలి.

# నిమ్మకాయ గింజలను తినొచ్చా... తింటే ఏమవుతుంది?

నిమ్మ గింజలలో ఫుల్ పోషకాలుఅయితే చాలామంది నిమ్మకాయలను వివిధ రకాలుగా ఆహారంలో భాగంగా చేయడానికి ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో వారు అందులో ఉండే నిమ్మ గింజలను పడేస్తూ ఉంటారు. కానీ నిమ్మ గింజలలో కూడా మన శరీరానికి ఉపయోగపడే బోలెడన్ని పోషకాలు ఉంటాయని వీటిని పారేయకుండా ఉంటేనే మంచిదని పలువురు చెబుతున్నారు. ఇక నిమ్మ గింజలతో మనకు ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి తదితర వివరాలను ప్రస్తుతం తెలుసుకుందాం. నిమ్మ గింజలతో ఆరోగ్యంనిమ్మకాయ లోనే కాదు నిమ్మకాయ గింజలలో కూడా మంచి పోషకాలు ఉంటాయి. నిమ్మకాయ గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. నిమ్మకాయ గింజల్లో ఉండే ఫ్లేవనాయిడ్ లు, విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. నిమ్మకాయ గింజల్లో ఉండే ఫైబర్ కారణంగా మన జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. నిమ్మ గింజలతో ఈ ప్రయోజనాలు కూడానిమ్మకాయ గింజలు మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. మన చర్మ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం లోను, కొన్ని రకాల క్యాన్సర్లు ప్రమాదాన్ని తగ్గించడంలోనూ నిమ్మ గింజలు ఎంతగానో దోహదం చేస్తాయి. మూత్రపిండాల్లో రాళ్ళను నివారించడానికి, ఐరన్ శోషణకు నిమ్మకాయ గింజలు దోహదం చేస్తాయి. నిమ్మ గింజలు గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి మన శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి బాగా తగ్గిస్తాయి. ఖనీజూజూఎ బవవటబ: ఈ చిన్నగింజలు చేసే మాయతో ఒత్తిడి మాయం, సుఖ నిద్ర ఖాయం!నిమ్మ గింజలను ఇలా తీసుకోకూడదుఅంతేకాదు బరువు తగ్గడానికి కూడా నిమ్మ గింజలు



దోహదం చేస్తాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను నివారించడంలోనూ, నిమ్మ గింజలు కొన్ని రకాల బ్యాక్టీరియాను నివారించడానికి, ఫంగల్ ఇన్ఫెక్షన్ నుంచి కాపాడడానికి ఉపయోగపడతాయి. కాకుంటే నిమ్మ గింజలను అతిగా తీసుకోకూడదు, మితంగా తీసుకుంటే నిమ్మ గింజలు కూడా మంచి ప్రయోజనాలనే ఇస్తాయి.




# తెరపై జరిగినట్టు వుండదు.. రాశి ఎమోషనల్ కామెంట్స్!



హీరోయిన్ రాశి ఖన్నా త్వరలోనే 'తెలుసు కదా' అనే మూవీతో మన ముందుకు రాబోతోంది. ఈ సినిమా అక్టోబర్ 17న అంటే మరో నాలుగు రోజుల్లో విడుదలకు సిద్ధంగా ఉండడంతో సినిమా ప్రమోషన్స్ లో బిజీ బిజీగా గడుపుతున్నారు చిత్ర యూనిట్. ఈ నేపథ్యంలోనే రాశిఖన్నా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సినిమాతో పాటు ప్రేమ గురించి ఎమోషనల్ కామెంట్స్ చేసింది. తెరపై చూపించినట్లుగా అన్ని ప్రేమలు అలా ఉండవు. నిజ జీవితంలో వేరుగా ఉంటాయి అని రాశిఖన్నా మాట్లాడిన మాటలు చాలామందిని ఆకట్టుకున్నాయి.ముఖ్యంగా ప్రేమ గురించి రాశి ఖన్నా ఎందుకు అంత ఎమోషనల్ గా మాట్లాడింది.. ఆమె లైఫ్ లో ఏదైనా చేదు అనుభవాలు ఉన్నాయా అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. సిద్దు జొన్నలగడ్డ హీరోగా.. శ్రీనిధి శెట్టి,రాశి ఖన్నా హీరోయిన్స్ గా వస్తున్న తాజా మూవీ తెలుసు కదా.. నీరజ కోన దర్శకురాలిగా చేసిన ఈ సినిమా ప్రమోషన్స్ లో తాజాగా రాశి ఖన్నా మాట్లాడుతూ.. "తెలుసు కదా సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండడంతో అందరూ ట్రయాంగిల్ లవ్ స్టోరీ అనుకుంటారు.కానీ ఇది ట్రయాంగిల్ లవ్ స్టోరీ కాదు. ఈ సినిమాలో ఒక మంచి పాయింట్ ఉంది. ఈ సినిమాల ప్రేమ యొక్క వాస్తవికతను ప్రతిబింబిస్తుంది. అలాగే నేను చిన్నతనంలో ఎక్కువగా షారుఖ్ ఖాన్ సినిమాలను ఆస్వాదిస్తూ పెరిగాను. ఆయన సినిమాలను నేను చిన్నప్పటినుండి చూసాను. ఈ సినిమాలను చూసి తెరపై చూపించినట్టు నిజ జీవితంలో కూడా ప్రేమ అలాగే ఉంటుందని నేను అనుకున్నాను.కానీ అది వాస్తవం కాదు.ఎందుకంటే తెరపై చూసే ప్రేమకి మన నిజ జీవితంలో ఉండే ప్రేమకి చాలా తేడాలు ఉంటాయి. తెరపై చూసే ప్రేమ నిజ జీవిత ప్రేమకి భిన్నంగా ఉంటుంది.. సినిమాల్లో వర్ణించలేనివి నిజ జీవితంలో చూస్తాము.. కీర్తి సురేష్ అలాగే నేను కొన్ని హృదయ విదారక సంఘటనలు ఎదుర్కొన్న తర్వాతే ఈ విషయాలన్నీ అర్థం చేసుకోగలిగాను. ఇతరుల మీద నా ఆనందం ఎందుకు ఆధారపడి ఉండాలని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. నా చేతుల్లో ఉన్నది నేను చేయాలి ఇతరుల నుండి ఏమీ ఆశించకూడదని ఫిక్స్ అయ్యాను" అంటూ రాశి ఖన్నా నిజ జీవితంలో ఉండే ప్రేమల గురించి ఎమోషనల్ కామెంట్స్ చేసింది. అయితే రాశి ఖన్నా చేసిన కామెంట్లు విన్న చాలా మంది నెటిజన్లు ఆమె లైఫ్ లో ప్రేమ కారణంగా చాలానే ఇబ్బందులు ఫేస్ చేసినట్టు అర్థమవుతుంది. అందుకే రీల్ లైఫ్, రియల్ లైఫ్ ప్రేమలు భిన్నంగా ఉంటాయని చెప్పుకొచ్చింది. తాను రెండుసార్లు ప్రేమలో పడ్డానని, ఒకటి ఇండస్ట్రీలోకి రాకముందు, రెండోది ఇండస్ట్రీలోకి వచ్చాక అని కూడా స్పష్టం చేసింది. రాశి ఖన్నా సినిమాల విషయానికి వస్తే.. తెలుసు కదా మూవీ తో పాటు పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తోంది. అలాగే హిందీలో 120 బహదూర్ తో పాటూ మరో 3 చిత్రాలలో నటిస్తోంది.

# మిడిల్ క్లాస్ కాంబో.. వాళ్లని ఒప్పించారంటే..?

2020 కోవిడ్ లాక్ డౌన్ లో ఓటీటీ ఆడియన్స్ ని మెప్పించిన సినిమా మిడిల్ క్లాస్ మెలోడీస్. వినోద్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ, వర్ష బొల్లమ్మ లీడ్ రోల్ లో నటించారు. థియేట్రికల్ రిలీజ్ అవకాశం లేని టైంలో ఓటీటీ ఆడియన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంది ఈ సినిమా. అంతేకాదు ఆనంద్ దేవరకొండకు మొదటి సక్సెస్ ఫుల్ సినిమా అంటే కూడా ఇదే అని చెప్పొచ్చు. దొరసాని థియేట్రికల్ రిలీజైనా కూడా మిడిల్ క్లాస్ మెలోడీస్ ఓటీటీలో రిలీజై మంచి మౌత్ టాక్ తెచ్చుకుంది. బేబీ సినిమాలో వైష్ణవి చైతన్య హీరోయిన్ గా.. ఐతే మిడిల్ క్లాస్ మెలోడీస్ సినిమా తర్వాత ఆనంద్ వరుసగా సినిమాలు చేస్తూ వచ్చాడు. రెండేళ్ల క్రితం అతనికి బేబీ సినిమాతో మరో సూపర్ హిట్ దక్కింది. సాయి రాజేష్ డైరెక్ట్ చేసిన బేబీ సినిమాలో వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించింది. బేబీ సినిమాకు విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ కూడా పెద్ద అసెట్ అయ్యింది. ఆనంద్ కెరీర్ లో బ్లాక్ బస్టర్ హిట్ సినిమాగా బేబీ నిలిచింది. బేబీ తర్వాత కూడా ఆనంద్ మళ్లీ వరుస ప్రాజెక్ట్ లు చేస్తున్నాడు. ఇదిలాఉంటే మరోసారి ఓటీటీ ఆడియన్స్ కోసం మూవీ చేస్తున్నాడట ఆనంద్. అది కూడా తనకు మొదటి హిట్ ఇచ్చిన వినోద్ తోనే ఆనంద్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. వినోద్ అనంతోజు డైరెక్షన్ లో ఆనంద్ దేవరకొండ హీరోగా ఒక సినిమా వస్తుంది. ఈ సినిమాను నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తుని. ఇప్పటికే తెలుగు స్టార్స్ తో నెట్ ఫ్లిక్స్ వెబ్ సీరీస్, సినిమాలు చేస్తుంది. కీర్తి సురేష్ ఐదేళ్లుగా అతను ఒక మంచి ఛాన్స్ కోసం.. వినోద్, ఆనంద్ కలిసి చేసే




నెట్ ఫ్లిక్స్ సీరీస్ ఏంటి.. ఎలాంటి జోనర్ లో ఈ కాంబో సినిమా వస్తుంది అన్నది తెలియాల్సి ఉంది. మిడిల్ క్లాస్ మెలోడీస్ తర్వాత వినోద్ మరో సినిమా డైరెక్ట్ చేయలేదు. దాదాపు ఐదేళ్లుగా అతను ఒక మంచి ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నాడు. నెట్ ఫ్లిక్స్ లాంటి అద్భుతమైన ఫ్లాట్ ఫాం లో ఛాన్స్ అంటే అది చలా మంచి విషయమని చెప్పొచ్చు. విజయ్ దేవరకొండ బ్రదర్ ఆనంద్ తన కెరీర్ ని స్లో అండ్ స్టడీగా ప్లాన్ చేసుకుంటూ వెళ్తున్నాడు. యువ హీరోల్లో కూడా బీభత్సమైన పోటీ వాతావరణం ఉంది. ఎవరు డిఫరెంట్ గా చేసి ఆడియన్స్ ని మెప్పిస్తున్నారో వాళ్ల సినిమాలే చూస్తున్నారు. బే

# ఇదో సరికొత్త ప్రమోషన్.. భాగ్యశ్రీ బాగానే ప్లాన్ చేసిందే?

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే కాంబినేషన్లో తెరకెక్కిన తాజా మూవీ ఆంధ్రా కింగ్ తాలూకా.. నవంబర్ 28న విడుదల కాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ మొదలు పెట్టేసారు చిత్ర యూనిట్. మహేష్ బాబు. పి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు.అయితే స్కంద, ది వారియర్ వంటి ఫ్లాప్ సినిమాల తర్వాత 'ఆంధ్రా కింగ్ తాలూకా' సినిమా పైనే తన ఆశలన్నీ పెట్టుకున్నారు రామ్ పోతినేని. ఈ సినిమాతో ఎలాగైనా హిట్టు కొట్టాలని చూస్తున్న రామ్ పోతినేని కష్టాన్ని పొగుడుతూ.. భాగ్యశ్రీ పెట్టిన తాజా పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియా జనాలను ఆకర్షిస్తోంది. అంతేకాదు భాగ్య శ్రీ కొత్తరకం ప్రమోషనల్ స్ట్రాటజీ అంటూ ఆమె పెట్టిన పోస్టులకు కామెంట్లు పెడుతున్నారు. భాగ్యశ్రీ పెట్టిన పోస్ట్ ఏంటి అనేది చూస్తే.. తాజాగా భాగ్యశ్రీ బోర్సే తన సోషల్ మీడియా ఖాతాలో రామ్ పోతినేని సినిమా కోసం ఎంత కష్టపడి పని చేశారో తన పోస్టులో పేర్కొంది.. "ప్రియమైన రామ్.. సాగర్ పాత్రలో మీరు చేసే మ్యాజిక్ ని ఎక్స్పీరియన్స్ చేయడానికి ప్రేక్షకులు వేచి ఉండలేకపోతున్నారు. మీరు ఈ సినిమా కోసం చేసిన కృషి, హార్డ్ వర్క్ కి నేను ఆశ్చర్యపోతున్నాను. ఆంధ్రా కింగ్ తాలూకా మీ అభిమానుల అతిపెద్ద విజయం" అంటూ పోస్ట్ పెట్టింది. అయితే భాగ్యశ్రీ బోర్సే రామ్ పోతినేని సినిమా కోసం ఎంతలా కష్టపడ్డారో ఒకే ఒక్క పోస్ట్ తో స్పష్టం చేసింది. అలా రామ్ పోతినేని కష్టాన్ని అభివర్ణిస్తూ భాగ్యశ్రీ తన సోషల్ మీడియాలో పెట్టిన ఈ పోస్టు చూసి.. ఇదో కొత్త రకం స్ట్రాటజీ అంటూ సోషల్ మీడియా జనాలు కామెంట్లు పెడుతున్నారు.-ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు..ఆయన కష్టాన్ని గుర్తించడం కోసమైనా సరే ఈ సినిమాని చూడాలి అన్నట్లుగా కొత్తరకం ప్రమోషన్స్ తో సినిమా చూడాలి అన్నట్లుగా చెప్పుకొచ్చింది. అయితే ఇప్పటివరకు హీరోయిన్లు ఎవరూ కూడా ఇలాంటి పోస్టులు సినిమా విడుదలకు ముందు పెట్టలేదు. సినిమా హిట్ అయ్యాక హీరో,డైరెక్టర్ కష్టాలను పొగుడుతూ పోస్టులు పెడతారు. కానీ సినిమా విడుదలకు ముందే ఇలా ఎవరు పొగడరు. కానీ భాగ్యశ్రీ బోర్సే మాత్రం సినిమా విడుదలకు ముందే ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా కోసం రామ్ చేసిన కష్టాన్ని అభివర్ణిస్తూ పెట్టిన పోస్ట్ కొత్తరకం స్ట్రాటజీ లో భాగమైన ప్రమోషన్ అని అంటున్నారు. రీసెంట్ గానే ఆంధ్రా కింగ్ తాలూకా టీజర్ ని విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ సినిమాలో రామ్ పోతినేని అమ్మాయి మీదే కాదు సినిమాని గాఢంగా ప్రేమించే సినీ ప్రేమికుడిగా కనిపిస్తారు. ఈ టీజర్ చూసిన చాలామంది రామ్ పోతినేని,భాగ్యశ్రీ ల యాక్టింగ్ ని మెచ్చుకుంటూ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కీ రోల్ పోషిస్తున్నారు. అయితే ఈ సినిమాలో ఉపేంద్రనే ఎందుకు తీసుకున్నారు.. తెలుగు హీరోలు ఎవరూ లేరా అనే విమర్శలు కూడా వస్తున్నాయి. మరి దీనిపై చిత్ర యూనిట్ ఏ విధంగా క్లారిటీ ఇస్తుందో చూడాలి. అలా ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాకి రెండు మూడు నెలల ముందు నుండే ప్రమోషన్స్ చేస్తూ ప్రేక్షకుల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. మరి వీరి కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుందో లేదో తెలియాలి అంటే నవంబర్ 28 వరకు ఎదురు చూడాల్సిందే.





# మెగా మాస్ మూవీకి.. ఆ చక్కనమ్మ ఎవరు..?




: మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ సినిమా సంక్రాంతి రిలీజ్ కు రెడీ అవుతుంది. అనిల్ రావిపూడి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాతో పాటు మెగాస్టార్ విశ్వంభర కూడా నెక్స్ట్ సమ్మర్ కి రిలీజ్ ప్లానింగ్ ఉంది. అందులో చెన్నై చిన్నది త్రిష హీరోయిన్ గా నటిస్తుంది. నయనతార, త్రిష ఇద్దరు కూడా మెగా 156,157 సినిమాల్లో నటిస్తున్నారు. ఇక నెక్స్ట్ మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబో సినిమా ఒకటి రాబోతుంది.. నవంబర్ నుంచి ఆ సినిమా షూటింగ్ మొదలు పెట్టాలని బాబీ ఫిక్స్ అయ్యాడట. చిరుతో వాల్తేరు వీరయ్య సినిమా చేశాడు బాబీ. ఐతే ఆ సినిమాను వింటేజ్ చిరు కామెడీ టైమింగ్ తో తీసుకెళ్లాడు. ఈసారి చిరంజీవి మాస్ ఏంటో చూపించాలని ఫిక్స్ అయ్యాడట. బాబీ ఈ సినిమాను ఫుల్ లెంగ్త్ మాస్ ఫీస్ట్ ఇచ్చేలా స్టోరీ రాసుకున్నాడట. చిరు బర్త్ డే అనౌన్స్ మెంట్ తోనే గొడ్డలితో మెగా ఫ్యాన్స్ కి ట్రీట్ ఇచ్చాడు బాబీ. అభిమాని అయిన బాబీ మెగాస్టార్ ని ఎలా ఫ్యాన్స్ చూడాలని అనుకుంటున్నారో అలా చూపించాలని ఫిక్స్ అయ్యాడు. ఐతే ఈ సినిమాలో హీరోయిన్ కోసం వేట కొనసాగుతుంది. సీనియర్ హీరోలతో చేస్తే హీరోయిన్స్ కెరీర్ అయిపోయినట్టే లాంటి అరిగిపోయిన ఔట్ డేటెడ్ కామెంట్స్ ఇప్పుడు వినిపించట్లేదు. సీనియర్ స్టార్ అయినా అది సినిమా కాబట్టి అందులో మంచి పాత్ర వస్తే చేయడంలో తప్పులేదని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే మెగాస్టార్ చిరంజీవి సినిమాలో హీరోయిన్ గా ఇద్దరు భామల పేర్లు వినిపిస్తున్నాయి అందులో ఒకరు రాశి ఖన్నా కాగా మరొకరు మాళవిక మోహనన్. రాజా సాబ్ బ్యూటీ మాళవిక మోహనన్.. రాశి ఖన్నా మళ్లీ తెలుగులో సందడి చేస్తుంది. సిద్ధు తెలుసు కదాలో నటించిన అమ్మడు పవర్ స్టార్ ఉస్తాద్ భగత్ సింగ్ లో కూడా ఛాన్స్ అందుకుంది. ఇప్పుడు చిరు సినిమా డిస్కషన్ లో ఉంది. మరో సైడ్ రాజా సాబ్ బ్యూటీ మాళవిక మోహనన్ కూడా చిరంజీవితో నటించే ఛాన్స్ ఉందని టాక్. కోలీవుడ్, మలయాళం సినిమాల్లో రాణిస్తున్న మాళవిక తెలుగులో ప్రభాస్ రాజా సాబ్ తో ఎంట్రీ ఇస్తుంది. ఈ ఇద్దరిలో ఎవరైనా మెగాస్టార్ కి జోడీగా బాగుంటుందని మెగా ఫ్యాన్స్ అంటున్నారు. మరి మెగా మాస్ మూవీకి ఆ హీరోయిన్ గా ఫైనల్ ఛాన్స్ కొట్టేసే ఆ చక్కనమ్మ ఎవరో తెలియాలంటే మరికొంత కాలం వెయిట్ చేయాల్సిందే.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సక్సెస్ పై కార్యాచరణకు



నందికొట్కూరు అక్టోబర్ 13:ఈ నెల 16వ తేదీ కర్నూలులో జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూపర్ జీఎస్టీ సూపర్ సక్సెస్ కార్యక్రమం కార్యాచరణకు నందికొట్కూరు మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ మండల కన్వీనర్లు,క్లస్టర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, కార్యక్రమ కోఆర్డినేటర్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి,నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దేవల్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ..!

## మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో.



నందికొట్కూరు అక్టోబర్ 13:-నందికొట్కూర్ మండలం, అల్లూరు గ్రామంలో కొత్తపల్లి మండలం దుద్యాల, నాగంపల్లి,శివపురం గ్రామాలకు చెందిన బాధితులకు టిడిపి సీనియర్ నాయకులు మాండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.బూస రామసీతమ్మ కి51,310/-రూపాయలు మరియుఎదురుపాడు శివలక్ష్మి కి 76,385/- రూపాయలు మరియుఅవస్థల జనార్దన్ గౌడ్ (డెత్) కి 42,812/- రూపాయలముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నందికొట్కూర్ మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,కన్వీనర్ లింగస్వామి గౌడ్,క్లస్టర్ ఇంచార్జ్ నారాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ నాయుడి ఫోన్ గుట్టు

## తెరిచేందుకు ఎసిబి కోర్టు అనుమతి

విజయవాడ,అక్టోబర్13: మద్యం ముడుపుల కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేశ్‌నాయుడి ఫోన్ తెరిచేందుకు ఏసీబీ కోర్టు పోలీసులకు అనుమతిచ్చింది. ఫోన్ తెరిచేందుకు అనుమతించాలని కేసు విచారణ చేస్తున్న సిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన విజయవాడ ఏసీబీ కోర్టు ఫోన్ తెరిచేందుకు అనుమతిచ్చింది. ప్రస్తుతం విజయవాడ జైలులో వెంకటేశ్‌నాయుడు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి వెంకటేశ్‌నాయుడు ప్రధాన అనుచరుడు. ఎఫ్ఎస్ఎల్‌లో మంగళవారం వెంకటేశ్‌నాయుడి ఫోన్ తెరవనున్నారు. దీంటలో అనేక వివరాలు, కాంటాక్ట్స్ బయటకు వచ్చే అవకాశం ఉంది.

# ఐపిఎస్ సంజయ్‌కు మరోమారు నిరాశ

## బెయిల్ ఇచ్చేందుకు ఎసిబి కోర్టు నిరాకరణ

విజయవాడ,అక్టోబర్13: ఐపీఎస్ సంజయ్ కుమార్‌కు ఏసీబీ కోర్టులో నిరాశ ఎదురైంది. ఆయన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో గతంలో సంజయ్‌పై కేసు నమోదైంది. సంజయ్ అగ్నిమాపకశాఖ డీజీ, సీఐడీ ఏడీజీగా పనిచేసినప్పుడు రూ.1.5 కోట్ల మేర ప్రభుత్వ నిధులు దుర్వినియోగమయ్యాయని విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

# నోటీసులకు సమాధానం ఇచ్చిన పేర్నినాని

## పోలీసుల చర్యతో

## దిగివచ్చిన వైకాపా నేత

మచిలీపట్నం,అక్టోబర్13: మచిలీపట్నం పోలీసులు యాక్షన్ చేపట్టడంతో మాజీ మంత్రి పేర్ని నాని దిగొచ్చారు. ఈ క్రమంలో పేర్ని నానితో సహా మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కి క్యూ కట్టారు వైసీపీ నేతలు . ఇటీవల మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వద్ద అనుమతులు లేకుండా ధర్నా చేశారు వైసీపీ నేతలు. ఈ క్రమంలో పోలీసుల అనుమతి లేకుండా ఆందోళన చేయడంతో 400 మంది వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. సుమారు 100 మందికి 41ఏ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సమాధానం ఇవ్వకుండా మొన్నటి వరకు పోలీసులతో దోబూచులాడారు ఆ పార్టీ నేతలు. రెండు రోజుల క్రితం వైసీపీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న అరెస్ట్‌తో వైసీపీ నేతలు అలర్ట్ అయ్యారు. పేర్ని నానితో సహా పోలీస్ స్టేషన్‌కి వచ్చి నోటీసులకు సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు.

# నందికొట్కూర్ బీఈడీ కళాశాలలను తక్షణమే సీజ్




నందికొట్కూరు అక్టోబర్ 13:-నందికొట్కూరు బీఈడీ కళాశాల ప్రభుత్వ నిబంధన ఉల్లంఘించి నిర్వహిస్తున్నందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సీజ్‌చేయాలని నందికొట్కూరు నియోజకవర్గం లో ఏఐఎఫ్డిఎస్ విద్యార్థుల సమావేశంలో రాష్ట్ర నాయకులు డక్క కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ అనుబంధ బిఈడి కళాశాలలో ఇప్పుడుజరుగుతున్న అడ్మిషన్స్ లకు ఆంధ్ర విద్యార్థులను వివిధ కారణాలతో ఒక్కొక్క విద్యార్థి వద్ద నుండి దాదాపు లక్షలు వసూలు చేస్తున్నాన న్నారు. యూనివర్సిటీ నిబంధనలు, ఎన్సీటీఈ నిబంధనలు తుంగలో తొక్కి,నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని మండిపడ్డారు.బీఈడీ కళాశాల యాజమాన్యాం ప్రభుత్వ నిబంధన లు పక్కనపెట్టి.పక్కా భవనాలు లేకుండా.రేకుల షెడ్డు,లీజు పూర్తయిన భవనాల్లో తరగతుల నిర్వహించడమే కాకుండా విద్య బోధనను లేకుండా పరీక్షల కు చూచి రాతల కోసం ఫీజులు వసూలు చేసి, యాజమాన్యాలు ప్రోత్సహి స్తున్నారన్నారు.అదేవిధంగాకనీసం సబ్జెక్టుల పట్ల అవగాహన లేని వ్యక్తులతో బోధనలు జరపడం.బోధన కమిటీ పరిశీలనలో ఒక వ్యక్తి ఒక సర్టిఫికెట్లను పెట్టి,మరొక వ్యక్తి తో బోధన చేపట్టడం జరుగుతుందని అన్నారు. బీఈడీ కోర్సులో విద్యార్థులతో బ్లాక్ టీచింగ్ పేరుతో పాఠశాలల్లో బోధన చేయవలసి ఉండగా బీఈడీ కళాశాలలో ఏమాత్రం కూడా పాటించడం లేదన్నారు.బీఈడీ కళాశాలల గుర్తింపు రద్దుచేసి,యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకొని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కో- కన్వినర్ బి. అశోక్ కుమార్,నాయకులు రాజు,రాకేష్,నవీన్ పాల్గొన్నారు.

# నకిలీ మద్యం సూత్రధారి జోగి రమేశ్

## ఆయన కనుసన్నల్లోనే మద్యం తయారీ

## తంబళ్లపల్లిలో మద్యంతో బాబుపై బురదజల్లే యత్నం

## తనను ఆస్ట్రేలియాకు పంపి ..లీకులిచ్చిన జోగి

## నిందితుడు జనార్ధన్ రావు సంచలన వీడియో విడుదల

విజయవాడ,అక్టోబర్13: నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్దన్‌రావు సంచలన విషయాలు బయటపెట్టాడు. వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందని పేర్కొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగడంతో తయారీ ఆపేసినట్లు వివరించాడు. ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు. నకిలీ మద్యం తయారీ మొదట ఇబ్రహీంపట్నంలో పెట్టాలనుకున్నాం. జోగి రమేశ్ ఆదేశాలతో తంబళ్లపల్లిలో తయారీ ప్రారంభించాం. తంబళ్లపల్లి అయితే చంద్రబాబుపై బురద జల్లొచ్చని జోగిరమేశ్ చెప్పారని జనార్దన్ రావు తెలిపాడు.ఏపీ నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న అద్దేపల్లి జనార్దన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు . వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలో నకిలీ మద్యం తయారీ చేసినట్టు ఆయన చెప్పారు. అయితే, ఏపీలో ప్రభుత్వం మారగానే నకిలీ మద్యం తయారీ నిలిపివేశామని జనార్దన్ రావు చెప్పుకొచ్చారు. నకిలీ మద్యం తయారీ వెనుక జరిగిన అన్ని విషయాల్నీ జనార్దన్‌రావు ఒక వీడియో రూపంలో వెల్లడించారు. ఇప్పుడు ఈ వీడియో రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జోగి రమేష్ మళ్ళీ నకిలీ మద్యం తయారు చేయమన్నారని జనార్దన్ రావు వెల్లడించారు. 'కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే కుట్రతో.. మళ్ళీ నకిలీ మద్యం తయారీ మొదలు పెట్టాలని జోగి రమేష్ నాతో చెప్పారు. ఇబ్రహీంపట్నంలో పెట్టాలి అనుకున్నా కానీ, జోగి రమేష్ ఆదేశాలతో.. తంబళ్లపల్లె నియోజకవర్గంలో నకిలీ మద్యం తయారీ మొదలుపెట్టాం. తంబళ్లపల్లె నుంచి ప్రారంభిస్తే ప్రభుత్వంపై బురద జల్లొచ్చని జోగి రమేష్ అన్నారు. రూమ్ అద్దెకు తీసుకొని లిక్కర్ తయారీకి అన్ని యంత్రాలు తీసుకొచ్చాం. ఆర్థిక ఇబ్బందులు నుంచి బయట పడేస్తానని జోగి రమేష్ నాకు హామీ ఇచ్చారు. అంతా రెడీ అయ్యాక నన్ను ఆఫ్రికాలో ఉన్న ఫ్రెండ్ దగ్గరకు పంపారు. జోగి రమేష్ తన మనుషుల ద్వారా లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. తద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్ర చేశాడు.' అని జనార్థన్ రావు సంచలన విషయాలు బయటపెట్టారు. అంతేకాదు, 'టీడీపీ నుంచి సస్పెండ్ చేయడంతో జోగి రమేష్ మరో ప్లాన్ వేశారు. ఇబ్రహీంపట్నంలో కూడా రైడ్ చేయిద్దాం సరుకు తీసుకొచ్చి పెట్టు అని అన్నారు. జోగి రమేష్ చెప్పినట్టే లీక్ ఇచ్చి రైడ్ చేయించారు, సాక్షి మీడియా కూడా ముందే ఉంది. అనుకున్నది జరిగింది.. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది. నువ్వు ఇక్కడకు రావాల్సిన అవసరం లేదని జోగి రమేష్ అన్నారు. అంతా చూసుకుంటా బెయిల్ ఇప్పిస్తానని చెప్పి జోగి రమేష్ హ్యాండ్ ఇచ్చాడు. నా తమ్ముడిని కూడా నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ ఇరికించాడు. జై చంద్రారెడ్డికి నకిలీ మద్యంతో అసలు సంబంధం లేదని జనార్దన్ రావు చెప్పారు.

# టిడిపిలో చేరిన ఎమ్మిగనూరు వైసిపి మండల నేతలు

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి

కర్నూలు,అక్టోబర్13: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. గోనెగొండ్ల మండలం వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అధికార కూటమి పథకాలకు ఆకర్షతులై తన అనుచరులతో కలిసి టీడీపీ పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు 200 మంది కార్యకర్తలు వైసీపీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు మిగిలిన వారందరికీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సాధారణ ఎన్నికల్లో కేవలం 11 సీట్లతో ఘోర పరాజయం పాలైన వైసీపీకి.. ఆ తరువాత నేతల రాజీనామాలతో జగన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పరిస్థితి. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు వైసీపీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారు. జగన్‌కు అత్యంత సన్నిహితులు కూడా పార్టీకి గుడ్ బై చెప్పేయడంతో పార్టీ భవిష్యత్ ఏంటనే ప్రశ్నలు మొదలువుతున్నాయి. జగన్‌కు అత్యంత దగ్గరి బంధువైన బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మోపిదేవి వెంకటరమణ, ఎంపీలు బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్య వీరంతా వైసీపీకి రాజీనామా చేసి వివిధ పార్టీల్లో చేరిపోయారు. అంతేకాకుండా వైఎస్ కుటుంబంతో అత్యంత నమ్మకస్తుడుగా ఉన్న విజయసాయి రెడ్డి

# ఎవర్నీ వదిలేది లేదు.. బొజ్జల సుధీర్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

శ్రీకాళహస్తి, అక్టోబరు 13: కావాలనే తనపై కొంతమంది బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట వినుత డ్రైవర్ రాయుడు పేరుతో విడుదలైన వీడియోపై పోలీసుల విచారణ జరగాలని కోరారు. ఈ విషయంలో ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని చెప్పుకొచ్చారు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.ఎలాంటి విచారణకైనా సిద్ధం..తాను ఎలాంటి విచారణకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. తనకు వినుత డ్రైవర్ రాయుడు తెలియదని క్లారిటీ ఇచ్చారు. వినుత బెయిల్ రద్దు చేయాలని కోరారు. న్యాయవాదులతో కూడా చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. డ్రైవర్ రాయుడు వీడియో నమ్మేలా లేదని చెప్పుకొచ్చారు. డ్రైవర్ రాయుడిది ఏఐ వీడియోనా.. లేదా ఆయనని చంపేస్తామని బెదిరించి రికార్డు చేసి ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనపై వస్తున్న ఆరోపణలను సీఎం చంద్రబాబుకు, టీడీపీ హై కమాండ్‌కి వివరిస్తానని పేర్కొన్నారు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.వినుతకి డిపాజిట్ రాలేదు..'మా కుటుంబం 45 ఏళ్ల నుంచి శ్రీకాళహస్తి ప్రజలకు సేవ చేస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి, ఇప్పటివరకు మేం ప్రజల్లో ఉన్నాం. నాన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డికి, మాకు మంచి పేరు ఉంది. 2019లో జనసేన నుంచి కోట వినుత పోటీ చేసినా డిపాజిట్ కూడా రాలేదు. 2024లో కూటమి ప్రభుత్వం తరఫున టికెట్ నాకు వచ్చింది. కష్టపడి పని చేశాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అందరి ఆశీస్సులతో మంచి మెజార్టీతో గెలిచాం. ఎప్పుడూ, ఎన్నడూ లేని విధంగా శ్రీకాళహస్తిలో పరిస్థితులు మారాయి. కోట వినుత దంపతులు వాళ్ల డ్రైవర్‌ని హత్య చేశారు. నిన్న నాలుగు గంటలకు నాకు ఒక వీడియో వచ్చింది. హత్య చేయబడ్డ డ్రైవర్ రాయుడు వీడియో అది. ఈ వీడియో ఏఐదా లేదా, రాయుడు హత్యకి ముందు వీడియో తీసి ఉంటారా అనేది తెలియాలి. రాయుడు హత్య జరిగి రెండు నెలలు దాటింది. కోట వినుత దంపతులు జైలుకు కూడా పోయారు. ఇప్పుడు వీడియో విడుదల చేయడంలో దీని వెనక ఏముందో అర్థమవుతుంది' అని పేర్కొన్నారు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.



# జీఎస్టీ ని సృష్టించడం ఎందుకు తగ్గించడం ఎందుకు నరేంద్ర మోడీ గారు దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి

## యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధు యాదవ్

కర్నూలు ప్రతినిధి అక్టోబర్ 13 ×ప్రధాని నరేంద్ర మోడీ గారు జీఎస్టీ ని సృష్టించడం అందుకు ఇప్పుడు తగ్గించడం ఎందుకు అలాగే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు కల్పించలేదు యువతకు సమాధానం చెప్పాలని జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఎం నాగ మధు యాదవ్ ప్రశ్నించారు. సోమవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నాగ మధు యాదవ్ మాట్లాడుతూప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఎందుకు వస్తున్నారని అంటే ఇక్కడున్న యన్ డి ఏ గవర్నమెంట్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కర్నూలు జిల్లాలో జి యస్ టికి సంబందించిన వాటి మీద ఈ కార్యక్రమం జరుగుతుందని చెబుతున్నారని జి యస్ టి అనేది 2017 లో నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం లో ఆర్థిక శాఖ మంత్రి గారు తీసుకున్న నిర్ణయం 5 స్లాబ్ లుగా జి యస్ టి ని విభజించి యన్ డి ఏ గవర్నమెంట్ 8 సంవత్సరాల తరువాత ఈ దేశానికి, దేశ ప్రజలకేదో న్యాయం చేశామని చిన్న మధ్య తరగతి ప్రజలకు ఏదో న్యాయం చేశామని అనుకుంటున్నారేమో అది ప్రజలందరికి తెలుసు 5




స్లాబ్లుగా జియస్టిని ప్రకటించి 8 సంవత్సరాలు ఈ దేశంలోని ప్రజల రక్తమాంసాలు తినేసి ఇప్పుడు ఆ జి యస్ టి ని సరిచేసి తగ్గించామని జబ్బలు చరుచుకుంటూ నరేంద్ర మోదీ గారు కర్నూలు వస్తున్నారు. ఈ జి యస్ టి ని ప్రారంభించిన రోజే లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారు జి యస్ టి ని గబ్బర్ సింగ్ టాక్స్ ఇది ప్రజలకు గాని వ్యాపార సంస్థలకు గాని చిన్న మధ్య తరగతి వ్యాపారులకు గాని ఈ దేశానికి మంచిది కాదని చెప్తే అతని పైన వ్యంగంగా మాట్లాడిన బీజేపీ యన్ డి ఏ నాయకులు 8 సంవత్సరాల తరువాత తప్పును సరి చేసుకునే ప్రయత్నం చేస్తుందే తప్ప ఇదేం గణత కాదని ప్రజలందరికి తెలుసు ప్రత్యేకంగా కర్నూలు జిల్లా కు వచ్చి వ్యాపారస్తులతో సమావేశం అవుతున్నారట ఏమి సాధించారాని ఈ జి యస్ టి తో కార్యక్రమం జరుగుతుందో మీరు పునరాలోచించుకోవాలని 5%, 8%, 12%, 18%, 28% అని వివిధ స్లాబ్ ల రూపంలో జి యస్ టి ప్రజల రక్త మాంసాలతో వారి శ్రమని కృషిని లాకొని కొన్ని లక్షల కోట్ల రూపాయలను గడించిన తరువాత ఆ డబ్బు ఎటు పోయిందో కూడా దేశ ప్రజలకు సమాధానం చెప్పకుండా ఈరోజు జి యస్ టి ని తగ్గించామని చెప్పడం కోసం ఇక్కడికి వస్తున్నారని దాని తరువాత 11 సంవత్సరాల నుండి పరిపాలిస్తున్న నరేంద్ర మోదీ గారు నిరుద్యోగులకు సమాదానం చెప్పాలి. ఈ కర్నూలు జిల్లాలో సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాల పేరుతో 22 కోట్ల ఉద్యోగాలకు సమాధానం చెప్పి కర్నూలుకి రావాలని రాయలసీమకు వెనక బాటుతనం కింద బుందేల్ఖండ్ తరహా ప్యాకెజీ ఇస్తామని, రాయలసీమను అభివృద్ధి పదంలో నడిపిస్తానని చెప్పాడు. దానికి సమాధానం చెప్పి కర్నూలుకు రావాలి. స్పెషల్ కేటగిరి స్టేటస్ ఇస్తాను అని చెప్పి మోసం చేసి రాయలసీమకు ప్రసిద్ధి గాంచిన వెంకటేశ్వర స్వామి సన్నిధిలో తిరుపతిలో మాట్లాడిన మాటలకు సమాధానం చెప్పి రావాలి. యన్ డి ఏ ప్రభుత్వం కానీ బీజేపీ కానీ జిల్లాకు చేసింది ఏమీ లేదని ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నామని నాయకుల జోబులు నింపడానికి వస్తున్నారా అంబానీ ఆదానీలకు న్యాయం చేయడానికి వస్తున్నారా యువతకు న్యాయం చేయడానికి వస్తున్నారా కర్నూలుకు వచ్చే ముందు ప్రధాని నరేంద్ర మోడీ గారు సమాధానం చెప్పాలని నాగ మధు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనిద్ రాయల్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# రైతుల రహదారి బైఠాయింపు



నిజామాబాద్(విజయసారథి): నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని బాసర రహదారిపై రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. నవిపేట్ మండలంలోని యంచ, బినోల, తుంగిని,నాలెశ్వర్, మిట్టపూర్,నందిగం,రైతులు బాసర ప్రధాన రహదారిపై బైఠాయించి గోదావరి ముంపు వరదల్లో నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు



కర్నూలు(విజయసారథి):భారత ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాన మంత్రి వర్యుల ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, రవాణా శాఖా మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్.పాల్గొన్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, అనంతపురం ఎంఎల్ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వర రావు, కనిగిరి ఎమ్మెల్యే నరసింహా రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా (ఏపీఐఐసీ) మంతెన రామరాజు, తదితరులు.

## స్త్రీనిధి రుణ వాయిదా వివరాల పోస్టర్ ఆవిష్కరణ



తిరుపతి(విజయసారథి):తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ సోమవారం తన కార్యాలయ ఛాంబర్లో స్త్రీనిధి రుణ వాయిదా వివరాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ పోస్టర్ ద్వారా స్త్రీనిధి సభ్యులు తమ రుణ వాయిదాలను సులభంగా అర్థం చేసుకొని, యాప్ ద్వారా డిజిటల్ పేమెంట్ చేయడం ద్వారా సమయానుసారంగా చెల్లింపులు పూర్తి చేయవచ్చని సూచించారు.ఈ సందర్భంగా డిఆర్డిఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డా. ప్రభావతి మాట్లాడుతూ స్త్రీనిధి ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన మరింత బలోపేతం కావాలంటే రుణ వాయిదాలను సమయానికి చెల్లించడం అత్యవసరం. పోస్టర్లో చూపిన సూచనలను అనుసరించి ప్రతి సభ్యురాలు యాప్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేయాలని అన్నారు. ఈ పోస్టర్ లు ప్రతి గ్రామంలో సచివాలయం,జన సంచారం ఎక్కువగా ఉండే చోట అంటించేలా సీసీలు, మండలఏపీఎం లు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఏజీఎం హేమంత్ కుమార్, ఎల్డిఎం రవి కుమార్, స్త్రీనిధి మేనేజర్లు పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డుల పంపిణీ..!

నందికొట్కూరు అక్టోబర్ 13:-కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు 4వ వార్డ్ ఇంచార్జి వడ్డే శీను,7వ వార్డ్ ఇంచార్జి సౌదీ చాంద్ తెలిపారు.పట్టణంలో 3వ సచివాలయం,10వ సచివాలయాలలో స్మార్ట్ రేషన్ కార్డులను టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 3వ సచివాలయ యూనిట్ ఇంచార్జ్ శ్రీను,7వ వార్డ్ టిడిపి నాయకులు షేక్ అబ్దుల్లా, చాంద్(డీలర్),సచివాలయ సిబ్బంది,వీఆర్వో లు పాల్గొన్నారు.



# కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలి

## .ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్.





కర్నూలు(విజయసారథి):కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ తెలిపారు.సోమవారం గౌరవ ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో కంట్రోల్ రూమ్ పని తీరు పై ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో పని చేసే వారు 24 గంటలు షిఫ్ట్ ల వారిగా డ్యూటీ లు వేసుకొని ప్రతి 3 గంటలకు ఒకసారి అని టీం ల నుండి సమాచారం తెప్పించుకోవాలన్నారు.ప్రతి యొక్క టీమ్ చేస్తున పని ఏ రకంగా జరగాలో ఆ రకంగా జరుగుతుందా? లేదా? సరైన సమయంలో పనులు మొదలుపెట్టారా? లేదా? నిర్దేశించిన సమయంలో పని పూర్తయిందా? లేదా? అనే వివరాలను సేకరించి తెలియజేయడానికే కంట్రోల్ రూమ్ లో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్ ఎం ఎస్ రూపంలో జరుగుతున్న పనుల గురించి వివరాలు పంపాలన్నారు. ముఖ్యంగా ఏ పని పురోగతి లేదు అనే విషయాలను హైలైట్ చేసి పంపాలన్నారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి, ఐఏఎస్ అధికారి విజయ సునీత, దినేష్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్,ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సచిన్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం పాలసీ సూత్ర దారులను అరెస్ట్ చేయాలి

## ప్రజల పక్షాన మా వైఎస్ఆర్సీపీ అండగా ఉంటుంది.

## మద్యం పాలసీని వెనుక టీడీపీ ఎమ్మెల్యేలు,ఎంపీలు ఉన్నారు...!

### డా"సుదీర్ దారా




నందికొట్కూరు అక్టోబర్ 13:-తెలుగుదేశం పార్టీ నకిలీ మద్యం విధానాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ సమన్వయ కర్త డా"సుదీర్ దారా ఆధ్వర్యంలో నందుకొట్కూరు పట్టణంలోని పాతబస్టాండ్ నుండి ర్యాలీగా వల్లభాయ్ పటేల్,డా"బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రభుత్వ నకిలీ మద్యం పాలసీని ఎండగడుతూ సీఎం డౌన్ డౌన్ అంటూ నకిలీ మద్యం పాత్రధారులను అరెస్ట్ చేయలాని డిమాండ్ చేస్తూ ర్యాలీగా నందికొట్కూరు ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి ఎక్సైజ్ కార్యాలయం ముందు బైఠాయించినిరసన తెలిపి తెలిపిన ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సమన్వయ కర్త డా"సుదీర్ దారా మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కూడా తయారుచేసి ప్రజల ప్రాణాలని బలితీసుకుంటుందని అన్నారు.టీడీపీ ప్రభుత్వం వచ్చాక వాళ్ళ ఎమ్మెల్యేలు, ఎంపీ లే నకిలీ మద్యం తయారు చేసి అమ్మడంలో కీలక పాత్ర దారులుగా సగం మంది ఎమ్మెల్యేలుఉన్నారు తెలిపారు.ఈ నకిలీ మద్యం విధానాన్ని అరికట్టి నకిలీ పాత్ర దారులను అరెస్ట్ చేయాలని లేక పోతే మా వైఎస్ఆర్సీపీ పార్టీ ప్రజల తరపున పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని టీడీపీ ప్రభుత్వన్నీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీ సీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు,వైసీపీ అనుబంధం విభాగ నేతకు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడుతున్న కళాశాల యజమాన్యాలపై.. క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

నందికొట్కూరు అక్టోబర్ 13:-రాయలసీమ యూనివర్సిటీ అనుబంధ బీఈడీ కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నందికొట్కూరు లోని షిరిడి సాయిబాబా,శివ సాయి కృష్ణ బీఈడీ కళాశాలలను తక్షణమే సీజ్ చేసి, యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్‌ళిఆూజరినంద్యాల జిల్లా కార్యదర్శి వేటూరి రంగస్వామి నందికొట్కూర్ డిప్యూటీ తహసిల్దార్ సోమేశ్వరమ్మ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వేటూరి రంగస్వామి మాట్లాడుతూ యూనివర్సిటీ అనుబంధ బీఈడీ కళాశాలలు పూర్తిగా అవినీతిమయమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ఎన్సీటీఈ నిబంధనలను తుంగలో తొక్కి యదేచ్చగా అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. స్థానిక విద్యార్థులకు చదువుకునేందుకు సీటు కేటాయించి అవకాశాలు కల్పించకుండా,ఇతర రాష్ట్రాల విద్యార్థులకు వేలాది రూపాయలు వసూలు చేసి, సీట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కళాశాలకు సొంత భవనం ఉండాలనే ప్రభుత్వా నిబంధనలను ఉల్లంఘించి, పక్కా భవనాలు లేకుండా, తాత్కాలిక భవనాలు కళాశాలలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఇలాంటి అనుభవం లేని వారి చేత రికార్డుల మూల్యాంకనం తూతూ మంత్రంగా జరిపి, విద్యార్థుల జరిగాయని జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు.అప్లికేషన్ ప్రక్రియలో నిష్పక్షపాతంగా పరిశీలన జరగలేదని,కాసులు తీసుకుని నామమాత్రంగా పరిశీలనలు అన్నారు. గతంలో పలుమార్లు యూనివర్సిటీ అధికారులకు విన్నపించిన,బీఈడీ కళాశాలలపై, యాజమాన్యాలపై నేటికీ చర్యలు తీసుకోకపోవడంపై అంతర్యమేమిటని ప్రశ్నించారు.కావున తక్షణమే ప్రభుత్వ నిబంధనలు మరియు ఎన్సీటీఈ నిబంధనలు ఉల్లంఘించే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుని,క్రిమినల్ కేసులు నమోదు చేసి,కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ నాయకులు రియాజ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు నందికొట్కూరు విద్యార్థి ఎంపిక



నందికొట్కూరు అక్టోబర్ 13:-హాకీ రాష్ట్ర స్థాయి పోటులకు నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి లక్ష్మీనరసింహ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రఘురామాచార్యులు తెలిపారు. ఈనెల 11న కర్నూలు స్టేడియంలో జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్ లో ఆయన విశేష ప్రతిభ కనబరచాడని తెలిపారు. జాతీయస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. పిడి రియాజుద్దీన్, అధ్యాపకులు సురేష్ బాబు విద్యార్థిని అభినందించారు.

# డంపు యార్డును తొలగించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడండి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు



నందికొట్కూరు అక్టోబర్ 13:-కుమ్మరిపేట సమీపంలో ఉన్న డంపు యార్డును తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆత్మకూరు నుండి చెత్తను తెచ్చివేసిన వారిపై కేసు నమోదు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ కు జై కిసాన్ పార్కులో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు 24 వ వార్డు కౌన్సిలర్ చాంద్ బాషా సిపిఎం నాయకులు డి గోపాలకృష్ణ,కొంగర వెంకటేశ్వర్లు,సి.నాగన్న కాలనీవాసులతో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ కుమ్మరిపేట,బైరెడ్డి నగర్,జంగాల పేట కాలనీలా పక్కలో డంప్ యార్డు ఉండడం మూలంగా ప్రజలకు దుర్వాసనతో నివాసం ఉండలేకపోతున్నారని పిల్లలకు పెద్దలకు అంటువ్యాధులు ప్రబలుతున్నాయి,అనారోగ్యాలకు గురవుతున్నారని వారు తెలిపారు, ఈ డంపు యార్డును ఊరు చివరకు తరలించాలని వారి డిమాండ్ చేశారు.ఇప్పుడు ఉన్న దుర్వాసనతో ప్రజలు నివాసం ఉండలేకపోతుంటే మరోపక్క ఆత్మకూరు నుండి టిప్పర్ల ద్వారా ఇక్కడ తెచ్చి చెత్తను వేస్తున్నారని వాటి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున అక్రమంగా తరలించిన టిప్పర్ల పైన కేసు పెట్టాలని వాటికి సంబంధించిన బాధ్యతలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూతన వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు భూమి పూజ

## ఎంపీ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు దాసి సుధాకర్ రెడ్డి భూమి పూజ భూమి పూజ

నందికొట్కూరు అక్టోబర్ 13:-నందికొట్కూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణములో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ?10 లక్షల ఎంపీ నిధులతో నూతన వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు భూమి పూజ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఎంపీ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..''ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శుద్ధమైన నీటి సరఫరా అందించడానికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గారి ప్రత్యేక నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే మా లక్ష్యం'' అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు పి.చాంద్ భాష,లాలు ప్రసాద్,వార్డు ఇంచార్జ్ లు ఉస్మాన్ బేగ్, సప్లయర్ సత్యనారాయణ, వి.ఆర్ శ్రీను,మె?టు మురళి, గుణశేఖర్ రెడ్డి,పుల్లారెడ్డి, సీనియర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్, ఆర్టీసీ ఉద్యోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001, A.P, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com